చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

12/3/57

ఆంధ్రపత్రిక

30095

అమృతాంజనవారి
త్వామరమందు
Amrutanjan RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 335 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 11-3-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుని ఓటమి

మెదక్ లోక్ సభ స్థానానికి పల్లెర్ల హనుమంతరావు ఎన్నిక

ఇక ఎన్నికల కార్యక్రమంలో చివరిఘట్టం

హైద్రాబాదు, మార్చి 10: మెదక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ పల్లెర్ల హనుమంతరావు, 20 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుడైన శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్‌ను ఓడించి లోక్ సభకు ఎన్నిక అయినారు.

రెండు రిజర్వు స్థానాలతోసహా తెలంగాణా ప్రాంతం నుంచి మొత్తం 25 శాసనసభ స్థానాలకూ, రాష్ట్రమంతటి నుంచీ 36 లోక్‌సభ స్థానాలకూ రేపు ఆంధ్రప్రదేశ్‌లో పోలింగు జరుగుతుంది. రాష్ట్రంలో రేపే పోలింగు చివరి రోజు, మొత్తం 36 లక్షలమంది రేపు వోట్లు వేస్తారు.

హైదరాబాదు నగరంలోని జూబిలీ హిల్స్ ద్విసభ్య నియోజకవర్గం, అసిఫ్‌నగరం శాసనసభ నియోజకవర్గాల మీదనే ప్రజలూ, నాయకులదృష్టి అంతా ప్రస్తుతం ఉన్నది. ఈ నియోజకవర్గాలనుంచి కాంగ్రెసు అభ్యర్థులుగా మంత్రులు శ్రీయుతులు వల్లూరి బసవరాజు, మెహదీనవాజ్ పూర్వ హైదరాబాదు రాష్ట్రమంత్రులలో ఒకరయిన శ్రీ గోపాలరావు ఎక్బోటే పోటీ చేస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఇదివరలో కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీయుతులు డి. యస్. రాజు, గంగాధరశాస్త్రి, టి. యస్. విశ్వనాథరెడ్డి, శ్రీమతి సంగం లక్ష్మీబాయి పోటీ లేకుండా లోక్‌సభకు ఎన్నిక అయినారు.

ఇప్పుడు పోటీద్వారా వెల్లడి అయిన లోపభూయిష్ఠం కాంగ్రెస్‌కే లభించింది. శ్రీ హనుమంతరావు వెనకటి హైదరాబాదు ప్రభుత్వంలో ఉపమంత్రిగా పనిచేశారు. శ్రీ మఖ్దూమ్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, అఖిల హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగూడా.

మెదక్ నియోజకవర్గం: మొత్తం ఓట్లు-3,78,685, పోలైనవి-1,89,182. (శ్రీ పి. హనుమంతరావు (కాంగ్రెస్)-1,06,511, శ్రీ మఖ్దూమ్ (పి.డి.యఫ్.) 82,610, చెల్లనిఓట్లు-16.

క్రిందటి ఎన్నికల్లో యీ నియోజకవర్గంనుంచి పి. డి. యఫ్. అభ్యర్థి ఎన్నిక అయినారు.

షాబాద్ నుంచి కాంగ్రెసు అభ్యర్థి

షాద్‌నగరం నియోజకవర్గంనుంచిరాష్ట్ర శాసన సభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి పాజహాన్ బీగమ్ ఎన్నిక యినారు. గద్వాల నియోజక వర్గంనుంచి శాసన సభకు స్వతంత్ర అభ్యర్థి శ్రీ డి. కె. సత్యారెడ్డి ఎన్నికయినారు. ఆత్మకూరు నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మురళీధరరెడ్డి శాసనసభకు ఎన్నికయినారు.

నిర్మల్ నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసన సభకు సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ ముత్యం రెడ్డి ఎన్నికయినారు.

ఆయా నియోజకవర్గాల వోట్ల వివరాలివి:

మొత్తం వోటర్లు : 51,718
పడిన వోట్లు : 21,596
శ్రీమతి పాజహాన్ బేగం(కాం)9,965
శ్రీ ఎల్. లక్ష్మీరెడ్డి (స్వ) : 6,542
శ్రీ బుచ్చయ్య (స్వ) 5084
చెల్లని వోట్లు : 5

ప్రస్తుత శాసన సభలో కూడా శ్రీమతి పాజహాన్ బీగం సభ్యురాలు. కిందటి ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుంచి శాసనసభకు డాక్టరు బూర్గుల రామకృష్ణరావుఎన్నికయినారు.ఇప్పుడు శ్రీమతి పాజహాన్ బీగం ఎన్నికయినారు.

గద్వాల

మొత్తం వోటర్లు : 61,311
పడిన వోట్లు : 25,184
శ్రీ డి. కె. సత్యారెడ్డి (స్వ) : 15,221
శ్రీ పి. పుల్లారెడ్డి (కాం) 9,962
స్వతంత్ర అభ్యర్థి శ్రీ డి. కె. సత్యారెడ్డి గెలుపొందారు.

ఆత్మకూరు

మొత్తం వోటర్లు : 51,717
పడిన వోట్లు : 20,810
శ్రీ మురళీధర రెడ్డి (కాం) : 13,376
శ్రీ పి. రాధాకృష్ణ రెడ్డి (పి. ఎస్. పి.) 6,933
చెల్లని వోటు : 1
కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మురళీధర రెడ్డి గెలుపొందారు.

నిర్మల్

మొత్తం వోట్లు:	56,987
పడిన వోట్లు:	28,087
శ్రీ ముత్యంరెడ్డి (సో)	9,498
శ్రీ ఆర్. కేశవాచారి(కాం)	8,700
శ్రీ ఎ. రాజేశ్వరరెడ్డి(స్వ)	4,839
చెల్లని వోటు:	5

సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ముత్యంరెడ్డి గెలుపొందారు.

ఈ ఎన్నికలలో గెలుపొందిన మహిళలలో శ్రీమతి పాజహాన్ బీగం మూడవ మహిళ.

కాంగ్రెసు అధికార అభ్యర్థులపై పోటీ చేస్తున్నందుకు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు క్రమశిక్షణచర్య తీసుకున్న వ్యక్తులలో నలుగురు ఇంతవరకూ గెలుపొందారు.

ఇంతవరకూ తన ఆధీనంలో ఉంటూ వచ్చిన 6 స్థానాలను కాంగ్రెసు ఈ ఎన్నికలలో కోల్పోయి, పి. డి. ఎఫ్‌కు చెందిన 8 స్థానాలను గెలుచుకున్నది. పి. డి. ఎఫ్. కు ఇంతవరకూ ఒక్క స్థానం మాత్రమే లభించింది.

9 వ తేదీ అర్ధరాత్రికి పార్టీల బలాబలాలు ఇట్లా ఉన్నవి:

మొత్తం స్థానాలు 301: వీటిలో 194 స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరగడం లేదు. అంటే 107 స్థానాలకు మాత్రమే పోటీ జరుగుతోంది.

పోటీ లేకుండా కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయిన నాలుగింటిలో సహా 9 వ తేదీ అర్ధరాత్రికి మొత్తం 28 స్థానాల ఫలితాలను ప్రకటించారు.

అవి ఈ క్రింద వివరించిన విధంగా ఆయా పార్టీలకు లభించినవి.

కాంగ్రెసు:	16
పి. డి. ఎఫ్. :	1
ప్రజాపార్టీ :	1
నిమ్నజాతుల సమాఖ్య:	1
స్వతంత్రులు :	4

10 వ తేదీ ఉదయం వెలువడిన నిర్మల్ నియోజకవర్గం ఫలితాన్ని కలుపుకుంటే ఇంతవరకూ మొత్తం 24 స్థానాల ఫలితాలు తెలిసినవి. నిర్మల్ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసన సభకు సోషలిస్టు అభ్యర్థి శ్రీ ముత్యంరెడ్డి ఎన్నికయినారు.

ఓట్ల లెక్కింపు కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికల ఫలితాల తుది స్వరూపం ఈ నెల 22 వ తేదీ తరువాతి మాత్రమే తేలుతుంది. కొన్ని నియోజకవర్గాలలో వోట్లను లెక్కపెట్టడం ఈనెల 19 న ప్రారంభమవుతుంది; 22 వ తేదీనాటికి పూర్తికావ్యాలని నిర్ణయించారు. రాష్ట్రమంతటా పోలింగు ఈనెల 11 వ పూర్తి అవుతుంది.

గోలకొండ, పార్వతీపురం లోక్ సభ నియోజకవర్గాల వోట్ల లెక్కింపు ఈనెల 19 వ ప్రారంభమవుతుంది. ఇవి రెండూ ద్విసభ్య నియోజకవర్గాలే.

ఈనెల 18 వ తేదితో శాసనసభ నియోజకవర్గాలన్నింటిలోనూ వోట్ల లెక్కింపు పూర్తి అవుతుంది.

నాగర్‌కర్నూలు నియోజకవర్గం

నాగర్ కర్నూలు శాసనసభ నియోజకవర్గంలోజక పోలింగు ఈనెల 4 న జరగవలసిఉండగా అప్పుడు వాయిదా వేశారు.కనుక ఆ నియోజకవర్గంలో ఈనెల 11 న పోలింగు జరుగుతుందని అధికారికంగా తెలిసింది. పోలింగు కేంద్రంలో అగ్నిప్రమాదం జరగడంవల్ల ఈ నెల 4 వ తేదీన నాగర్ కర్నూలు నియోజకవర్గంలో పోలింగును వాయిదా వేయడం జరిగింది.

రేపటి పోటీల స్వరూపం

కిందటి ఎన్నికలలో హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోని రెండుస్థానాలు తప్ప మిగతా స్థానాలన్నీ కాంగ్రెసుకే లభించినవి.

పరిశ్రమల మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుతో అసిఫ్‌నగరం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ వంగమాతిరం రామచంద్రరావు, ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ మహమ్మద్ రఫీ ఉద్దీన్ మరొక స్వతంత్ర అభ్యర్థి శ్రీ అబ్దుల్ రహమాన్ పోటీచేస్తున్నారు.

వీరితో శ్రీ రఫీ ఉద్దీన్ ప్రస్తుత రాష్ట్రశాసనసభలో సభ్యుడు; శ్రీ రామచంద్రరావు చాలా కాలంగా ప్రజాసేవ చేస్తున్నవ్యక్తి.

హైదరాబాదు నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పూర్వ హైదరాబాదు మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే శాసనసభకు పోటీ చేస్తున్నారు. ఈయనతో పోటీచేస్తున్న నలుగురు స్వతంత్ర అభ్యర్థులలో డాక్టరు జయసూర్య ఒకరు. ఈయన ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడు.

జూబిలీహిల్స్ శాసనసభ ద్విసభ్య నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ పోటీ చేస్తున్నారు. ఈయనతో ఈ స్థానానికి స్వతంత్రఅభ్యర్థి శ్రీ బి. రాజారెడ్డి, పి. డి. ఎఫ్. అభ్యర్థి శ్రీ జి. హనుమంతరావు పోటీచేస్తున్నారు. ఈనియోజకవర్గంలోని రిజర్వుస్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతిసుమిత్రాదేవి, స్వతంత్ర అభ్యర్థి శ్రీమతి పి. ఆశాదేవి, ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ జి. బాలక్ దాస్ పోటీచేస్తున్నారు.

ముఫీరాబాదు నియోజకవర్గంలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త, ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కె. సోమయాజులుగారలకు ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

సికిందరాబాదు కంటోన్మెంట్ నియోజకవర్గంనుంచి శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. వి. గురుమూర్తి, ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పి. జగన్నాథంగారలు పోటీ చేస్తున్నారు.

సికిందరాబాదు కంటోన్మెంట్ నియోజకవర్గంనుంచి శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. సత్యనారాయణ, పి.యస్.పి. అభ్యర్థి శ్రీ జె. వెంకటేశం, స్వతంత్ర అభ్యర్థి శ్రీ బి. మల్లికార్జునరావు పోటీ చేస్తున్నారు.

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్‌కు ఇదివరకు ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన శ్రీయుతులు బొమ్మకంటి సత్యనారాయణరావు, నూకల రామచంద్రారెడ్డి గారలు మధిర, దోర్నకల్లు నియోజకవర్గాలనుంచి కాంగ్రెసు అభ్యర్థులుకా రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్నారు.

మధిర నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు లోపి. డి. ఎఫ్. అభ్యర్థి శ్రీ ఎన్. ప్రసాదరావు, ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ వై. లక్ష్మీనరసయ్య పోటీ

(5 వ పేజీ చూడుడు)

'మాఅమ్మాయికితగిన వరుడెవరో చెప్పండి'

ఇల్లిల్లూ తిరిగిన అభ్యర్థికి ఓటరు విజ్ఞప్తి

కోయంబత్తూరు, మార్చి 10:— "నీవారు ప్రతిసమ్మేళనం ఎక్కారు. మా అమ్మాయికి తగిన వరుడెక్కడ ఉన్నాడో దయచేసి చెప్పండి" అని ఎన్నికలలో ప్రతిచోటా కల్పించి ప్రచారం చేసిన ఒక అభ్యర్థి కూడా పైపైలో ఒక ఓటరు ఒకవేళ గెలిచినట్లయితే వడవేశాడు. ఈ ఓటరు తన కుమార్తె జాతకంకూడా ఈ అభ్యర్థికి అందచేశాడు. ఈ సంఘటన పాల్గాచి శాసనసభా నియోజకవర్గంలో జరిగింది.

ఎన్నికలలో నెగిన అభ్యర్థి ఇంటికి ఎలా తిరిగి వెడతాడో ఓ అభ్యర్థి చెప్పాడు. "పేకముక్కలలోనిజోకర్ పై నెగిన అభ్యర్థి ఈ బొమ్మలోలా వస్తుందా" అని వ్రాసి, ఒకబాలెట్ పెట్టెలో వేశారు.

తల్లితో రాజకీయం

పాయ్‌మూర్, మార్చి 9: పోలింగ్ స్టేషనుకు చిన్నకొడుకుతో వెళ్లడమా, పెద్దవానితో వెళ్లడమా అనేవిషయాన్ని తేల్చుకోలేక, ఒకతల్లి ఓటుచేయడం మానివేసింది.

ముందుగా పెద్దకొడుకు తన ముసలి తల్లిని వెంటబెట్టుకొని పోలింగ్ స్టేషనుకు వస్తున్నాడు. ఈతడు కాంగ్రెస్ అభ్యర్థి. త్రోవలో ప్రజాసోషలిస్టు తమ్ముడు ఎదురై, తల్లిని తనకూడా రమ్మన్నాడు. ఇందుకు వీల్లేదని పెద్దవాడనడంతో, అన్నదమ్ముల మధ్య వాగ్వాదం ప్రారంభమైంది. అంతతో ఆమెకు విసుగెత్తి, ఓటుచేయకుండానే [illegible] పక్కన దిగబెట్టి రావడంతో, అన్నదమ్ముల జోక్యాలాట పరిష్కార [illegible]

[illegible]నుంచీ కొత్తతపాలా బిళ్లలు

[illegible], మార్చి 9: వచ్చే ఏప్రిల్ [illegible] తేదీనుంచీ, కొత్తతపాలా బిళ్లలు అమ్ముతారు. ఆ తేదీనుండి నయాపైసాల మారకంలోనికి రావడంవల్ల ప్రస్తుత తపాలా బిళ్లలకు బదులు ఈ నయాపైసాల బిళ్లలతో తపాలా బిళ్లలను అమ్ముతారని అధికార ప్రకటన వెలువడింది. తగినంత నిల్వఉండేందుకు సరిపోయే బిళ్లలను ముద్రించే వ్యవధి లేకపోవడం వల్ల, అన్నిరకాల బిళ్లలనూ ఒకే సమయంలో ముద్రిస్తున్నారు.ఈ కొత్త బిళ్లలకు ఒకటి, రెండు, మూడు, ఐదు, ఆరు, పది, పదమూడు, ఇరవై ఇరవైఐదు, ఏభై, డెబ్బదిఅయిదు నయాపైసాల విలువలో అమ్ముతారు. ఇదేవిలువగల సర్వీస్ బిళ్లలనుకూడా అమ్ముతారు. కేవలం 75 నయాపైసాల విలువతో మాత్రం సర్వీస్ బిళ్లే ఉండదు. ఇప్పుడున్న ఒకటి, రెండు, ఐదు, పది, పదిహేను రూపాయల బిళ్లలను ఇక ముందుకూడా ఉంచుతారు.

ఏప్రిల్, నుంచీ అమ్మే కార్డు, కవర్లు ధర ఇలాఉంటుంది. కార్డు ఐదు నయాపైసాలు. ఇంలాండ్ కవరు (ఆరుకాగులకవరు) - పదిపైసలు; కవరు-18 పైసలు; రిజిస్టర్డ్ కవరు - 78 పైసలు; లోకల్ కార్డు- 8 పైసలు; ఏరోగ్రాములు-20, 50, 75 పైసలు.

ఇదేతేదీనుండి సేవింగ్స్ బాంక్ పద్దులుకూడా దశాంశ పద్ధతిలోనే ఉంటాయి.

దేశపటాలకు కొత్తకొలతలు

మెట్రిక్ కొలతమానం వ్యవహారంలోనికి రావడంతో దేశపటాల కొలతలు అనుసరించవలసిన ప్రమాణాలను రాష్ట్ర కేంద్ర ప్రతినిధుల సంఘం ఆమోదించింది. రాష్ట్రకేంద్రాలకు సంబంధించిన పటాలు, రెవెన్యూ, అటవీ శాఖల ప్రతినిధులు ఈ నిర్ణయం చేశారు.

ఆంధ్రరాష్ట్ర టెన్నిస్ టోర్నమెంటు

గుంటూరు, మార్చి 10: ఆంధ్రరాష్ట్ర లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు గుంటూరులో మార్చి 17 నుంచి 25 వ తేదీవరకు జరుగుతవి.

పోటీలలో పాల్గొనగోరేవారు మార్చి 14 వ తేదీలోగా ఛాంపియన్ షిప్ సంఘంవారికి తమ దరఖాస్తులు పంపవలసి ఉన్నది.

ప్రముఖ ఆటగాళ్ళు సుబ్రహ్మణ్యం, ఆర్. కృష్ణన్ ప్రభృతులు ఈ పోటీలలో పాల్గొంటారని తెలుస్తున్నది.

ప్రొద్దుటూరులో వడగండ్లవాన

ప్రొద్దుటూరు, మార్చి 8: నిన్న సాయంకాలం 7 గంటలనుండి అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వేనుగాలి ఒక గంటసేపు వీచి, 5 నిముషాలసేపు చిన్నచిన్న వడగళ్లుపడి, వర్షం కుంభవృష్టిగా కురిసింది. 15 నిముషాల తరువాతి మంచుగడ్డల మాదిరిగా జంటయిటుకల పరిమాణంగల వడగళ్లూ అరగంటసేపు పడ్డాయి. గంటసేపు పట్టణంలోని రోడ్లన్నీ మంచురాళ్లు పరచిన దృశ్యంగా కనుపించినవి. తరువాత వర్షం వెలిసిపోయింది. 0.79" వర్షం కురిసింది. వారం రోజులనుంచి ఉష్ణోగ్రత ఎక్కువగా వుండి, యిప్పుడు వాతావరణం చల్లబడింది.

ఇంతసేపూ దుకాణాలు మూసివేశారు. వైటికి వెడితే రాళ్లతో మోదినట్టు వడగళ్లు పడినవి. ప్రజలంతా ఆశ్చర్యపోయారు. పట్టణంలోని వృద్ధులు తమ జీవితకాలంలో యీ మాదిరి వర్షం చూడలేదని చెప్పుతున్నారు. (స్వ. వి.)

మారుటేరులో

నిన్న సాయంత్రంరీ గంటలకు మారుటేరు పరిసర గ్రామాలలో వడగండ్లతో కూడిన వర్షం పడింది. సుమారు ½ దుక్కు వర్షం కురిసింది. చాలామంది వడగళ్ళు ఏరుకొన్నారు. 5, 6, సంవత్సరాలలాగా వడగళ్లలో కూడిన వర్షం ఇక్కడ ఎరుగమని చాలమంది చెప్పుతున్నారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం ప్రాంతంలో వడగళ్లు

తాడేపల్లిగూడెం, మార్చి 9: తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి యీ విధంగా ప్రకటిస్తున్నారు: ఈ తాలూకా పిప్పర, శేషవరం, కాకినాడ, అగ్రహార గోపవరం, వల్లూరు, ముసుళ్లి, అర్జవరం గ్రామాదులలో 7 వ తేదీన మధ్యాహ్నం 2 లుగంటలు అయిదు గంటలమధ్య విపరీతమైన గాలితో- వడగళ్లు వర్షం కురిసింది. వడగళ్లు తులం మొదలు అరవీసె బరువుగలవి తిట్టులతో గుమ్మరించినట్లు పడ్డాయి. ఒక్క శేషవరం గ్రామంలోనే సుమారు 12 వందలఎకరాలు దాళ్వాచేను తునకతునకలై నేలమట్టమై పోయింది. పైరు నువ్వులు- పిల్లి పెసర- నేలమీద అణిచిపెట్టినట్లు అయిపోయింది. సున్నపు గొడలు బొక్కలు పగిలేటట్లు వడగళ్లు పడ్డాయి. మామిడి, అరటి మొదలగు ఫలవృక్షాలు విపరీతంగా దెబ్బతిన్నవి. భీమవరం తాలూకాలోనిని ఉనుదుర్రు-తణుకు తాలూకాలోని మంచిలి గ్రామాలవరకు సుమారు 30 చదరపు మైళ్లు వైశాల్యంలో ఈ వడగళ్ళ వర్షం నష్టంవుందని తెలియవచ్చింది. సుమారు 100 సంవత్సరాలలోపున యీవిధంగా వడగళ్లు పడలేదని వయోవృద్ధులు చెప్పుతున్నారు. కొన్ని ప్రదేశాలలో మనుష్యులనూదా వడగళ్లు పడి విపరీతమైన దెబ్బలు తగిలినవి. (స్వ. వి.)

కేంద్ర ఆర్థికమంత్రి ఓట్ల లెక్కింపు

మద్రాసు, మార్చి 10: దక్షిణ మద్రాసు లోక్‌సభ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు విక్టోరియా పబ్లిక్ హాలులో రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ డి. బాలసుందరం నిన్న మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించారు. నిన్న వెయ్యిరీపాలు ఎన్మూరు ప్రాంతాల పెట్టెలు లెక్కించడంజరిగి యీవాళ్ళను మధ్యాహ్నం ఫలహార సమయానికి తిరువల్లిక్కేణి నియోజకవర్గం బాలెటు పెట్టెలలో సగం పూర్తిఅయింది. ఒక్కొక్క పోలింగ్ స్టేషను ఓట్లు లెక్కించడం పూర్తిఅవడంతో అభ్యర్థులకు వచ్చిన ఓట్లవివరాలను ప్రకటిస్తూ వచ్చారు. దాదాపు 200 మంది ఉద్యోగులు యీ లెక్కింపు కార్యాన్ని నిర్వహిస్తున్నారు.

మధ్యాహ్న 1 గంటకు ఫలహార విరామ సమయానికి శ్రీ బాలసుబ్రహ్మణ్యా మొదలియార్ శ్రీ టి. టి. కృష్ణమాచారి 2002 ఓట్లతో పైచేయిగా ఉన్నారు. అప్పటికి తిరువల్లిక్కేణి నియోజకవర్గంలోని సగభాగం పెట్టెలు మాత్రమే లెక్కించడం పూర్తిఅయింది. మధ్యాహ్నం 4 గంటలకు ఆయా అభ్యర్థులకు యీవిధంగా ఓట్లు వచ్చాయి.

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం (డి. యం. కె.) 48883 శ్రీ టి. టి. కృష్ణమాచారి (కాం) 45992 శ్రీ హెచ్. డి. రాజ (స్వ) 14005.

కాశ్మీర్‌పై భద్రతా సమితి ఫిబ్రవరి 21 న తీర్మానం చేయడానికి ముందు కొన్ని ముఖ్యపత్రాలను భారత ప్రతినిధివర్గం పరిశీలిస్తున్నది. కుడినుంచి-శ్రీ యం. ఇ. చాగ్లా, శ్రీ వి. కె. కృష్ణమేనన్, శ్రీ కెటిగ్ (మేనన్ వైద్యుడు) పాటియాలా మహారాజా శ్రీ యాదవేంద్రసింగ్, శ్రీ సి. యస్. పథక్. (సమితిద్వారా)

దేశప్రతిష్ఠకోసం కాంగ్రెసుకే వోటివ్వాలి

ప్రజల ఇబ్బందులను తీర్చగల సంస్థ: గుంటూరులో కాళేశ్వరరావు విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 10: కాశ్మీరు సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూకు అండగా నిలవాలంటే కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చాలని, దేశగౌరవం కాపాడాలని, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న గాంధీపార్కులో జరిగిన బహిరంగసభలో విజ్ఞప్తిచేశారు. శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ ఆర్థిక సమానత్వ సాధనకు సామ్యవాద సహకార శ్రేయోరాజ్యస్థాపనకు కంకణం గట్టుకున్న కాంగ్రెసునే గెలిపించాలనీ ప్రజల ఇబ్బందులను సరిగా తీర్చగలిగినది కాంగ్రెసేనని అన్నారు.

సభకు శ్రీ షేక్ గాలీబ్ సాహెబ్ అధ్యక్షత వహించారు. శ్రీ జి. పున్నయ్యశాస్త్రి స్వాగతమిచ్చారు.

శ్రీ కాళేశ్వరరావు మాట్లాడుతూ యీ ఎన్నికలు ప్రజలకు అగ్నిపరీక్ష అని చెప్పారు. కాశ్మీరు విషయమై అగ్రరాజ్యాల వైఖరిని నిరసిస్తూ, వారి నాటకాలు మన ప్రధానిముందు సాగవన్నారు. పరిస్థితుల ప్రభావంవలన 1952 ఎన్నికలలో కాంగ్రెసు వ్యతిరేక వోట్లు బాగా పడినప్పటికీ, ప్రజల ఆశయాలను, కోర్కెలను కాంగ్రెసు వెంటనే తీర్చగలిగినందున 1955 ఎన్నికలలో కమ్యూనిస్టులు చిత్తుగా వోడిపోయి, వున్నస్థానాలుకూడా పోగొట్టుకున్నారని చెప్పారు. ఈనాడు జరుగుతున్న ఎన్నికలలో తెలంగాణా నుంచి కూడా కాంగ్రెసు ఘనవిజయాలు సాధిస్తున్నదంటే పి. డి. యఫ్. ముసుగుతో కమ్యూనిస్టులు ఇక మోసపుచ్చలేరని తేలిపోయిందన్నారు. 1955 లో గెలవలేనివారు తిరిగి 1957 లో యావదాంధ్రకు ఎన్నికలు కోరుతున్నారంటే కేవలం ఒక నాటకమన్నారు. చీటికీ మాటికీ ప్రభుత్వాన్ని విమర్శించడం, అల్లరిచేయడమే, వారి లక్ష్యమన్నారు. గోపిడీలలో సంపాదించినడబ్బు కౌస్తాభారీకావడంతో యీనాడు అభ్యర్థులనే నిలబెట్టలేక స్వతంత్రులను అడ్డం పెట్టుకుంటున్నారంటే నిజంగా ఎన్నికలు యావదాంధ్రకు జరిపిస్తే వారితరపున ఎంతమంది నిలవడగలరో ఊహించుకోవచ్చునని చెప్పారు.

ఆంధ్రకు శ్రీరఘురామయ్య సేవ

రఘురామయ్యగారు ఆంధ్ర ప్రజలకు చేసిన సేవను వివరిస్తూ కృష్ణదోడ్డు వంతెన, నాగార్జునసాగరం, విజయవాడ రేడియోకేంద్రం, మొదలైనవాటి స్థాపనకు వారు చేసిన కృషిని తెలిపారు. ధర్మాకుర్చీ భజన సాగించేకమ్యూనిస్టులను గురించి మాట్లాడుతూ ప్రతిపక్షం, స్వేచ్ఛాఎన్నికలులేని రాజ్యంలో వ్యక్తిస్వాతంత్ర్యం పట్టి బూటకమన్నారు. విప్లవాలు, అంతర్యుద్ధాలు, వర్గకలహాలు, రక్తపాతం, కల్లోలంద్వారా, రష్యాలో అధికారంలో కొచ్చిన కమ్యూనిస్టుపార్టీ చరిత్రను గుర్తుంచుకోవాలని, సమయం వస్తే వారు ఎక్కడయినా ఎంత కయినా తెగించగలరని హెచ్చరించారు.

ప్రథమ ప్రణాళికద్వారా తిండి, బట్ట, కరవుచాలావరకు తీరిపోయిందని, ద్వితీయ ప్రణాళిక ద్వారా నిరుద్యోగ, దారిద్ర్యబాధల నిర్మూల జరగగలదని, ప్రజలంతా వీటిని జయప్రదం చేసేందుకు సహకరించాలని కోరారు.

శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ ఆర్థిక సమానత్వ సాధనకు సామ్యవాద సహకార శ్రేయోరాజ్య స్థాపనకు కంకణం గట్టుకున్న కాంగ్రెసునే గెలిపించాలని అభ్యర్థించారు. ప్రస్తుత సమస్యా ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థను రక్షించడమే నన్నారు. నైనా గురించి మాట్లాడుతూ అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించలేరని, భయపడతారని, ఒక భారతీయ వర్తకుడు ఒకరి ఇంటికి అతిథిగావెళ్ళి వేసిన అనేక ప్రశ్నలకు సమాధానాలు యివ్వడానికి భయపడ్డారని అన్నారు.

ఆహారపదార్థాల ధరల పెరుగుదల ప్రస్తావిస్తూ ఇటువంటి పెరుగుదలలు, తరుగుదలలు, ప్రతిదేశంలోను జాతీయ అంతర్జాతీయ పరిస్థితులనుబట్టి జరుగుతూనే వుంటాయని, ప్రజలు ఇబ్బంది పడకుండ ప్రతి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటూనే వుంటుందని అన్నారు. మన ప్రభుత్వంకూడా కాయకష్టుల కృషి చేస్తోందని, చౌకదుకాణాలు పెట్టుతున్నదనీ, దిగుమతులుకూడా చేసుకుంటోందని అన్నారు. ఈ సమస్యను కొండంత చేయడం, అల్లరిచేయడం, కమ్యూనిస్టులకు మాత్రమే తగునని, యథార్థ దృక్పథం, నిష్పాక్షికత, సహనం, వారిలో ఎంతమాత్రం లేవని చెప్పారు.

భారతదేశం సాధిస్తున్న మహత్తర పురోభివృద్ధికి అగ్రరాజ్యాలుసైతం ఆశ్చర్యం చెందుతున్నవని, వలసవాదానికి వ్యతిరేకంగా, ముఖ్యంగా మూతనంగా స్వాతంత్ర్యంపొందిన "ఘనా"

(5 వ పుట చూడుడు)

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-1. బొంబాయి-1. కలకత్తా-1.

బుడమేరు మళ్లింపు

వచ్చేయేడు జూన్‌కు పూర్తి

హైదరాబాదు, మార్చి 10: బుడమేరు మళ్ళింపు కాలవ నిర్మాణం వచ్చే సంవత్సరం జూన్‌కు పూర్తిఅవుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆయన ఇంకా ఇట్లాఅన్నారు: "బుడమేరు మళ్ళింపుకాలవ నిర్మాణంలో నూటికి 50 వంతులకంటె ఎక్కువ పని ఇంతవరకూ పూర్తిఅయినది. వంతెనలు రెగ్యులేటర్ నిర్మాణం ఇంకా మిగిలి వున్నవి. బుడమేరు కట్టల నిర్మాణం పనిని కూడా కొనసాగించవలసివున్నది. రిజర్వాయరు కూడా పూర్తి అయితే తప్ప ఈ మళ్ళింపు కాలవ పథకంవల్ల ప్రయోజనం ఉండదు."

హైదరాబాదు, మార్చి 10: అంబర్‌పేటలో మోటారు సైకిళ్లూకలిసిమీరుగా పోయినందువల్ల తేజస్ అనే ఆరు సంవత్సరాల వయస్సు పిల్లవాడు మరణించాడు.

అకౌంటెంట్లు, ఆడిటర్లు కావలెను

1-4-1957 తేదీతో ప్రారంభింపనున్న ఖాదీ, మరియు గ్రామపరిశ్రమల కమిషను వారికి ఒక అకౌంటెంటు మరియు నలుగురు ఆడిటర్లు కాకినాడలో ఇంటర్నల్ ఆడిట్ పనులు చేయుటకు కావలసియుండును.

అకౌంటెంట్లు జీతము నెలకు రు. 275-25-500 స్కేలు మరియు కమిషను వారిచే నిర్ణయింపబడు అలవెన్సులు యివ్వబడును.

కనీస విద్యా యోగ్యతలు: (i) బి. కాం. (అకౌంటింగ్ మరియు ఆడిటింగులతో నున్న నుంచిది.) లేక జి. డి. బి. లేక ఎకనమిక్స్ లేక స్టాటిస్ టిక్స్ స్పెషల్ ప్రత్యేక పుష్కర్గాబాచ్యులర్ డిగ్రీ(ii) హిందీ భాషయను చదువను వచ్చియుండవలెను. మరియు/లేక తెలుగు మరియు/లేక అరబము వచ్చియుండవలెను.

కనీసపు అనుభవము: ప్రభుత్వము వారి అకౌంట్సు మరియు ఆడిటింగ్ శాఖలో కనీసము 7 సం॥లకు తక్కువ గాకుండా పరిచయము కలిగియుండ వలెను.

వయస్సు: 35 సం॥లకు మించి కుండరాదు.

ఆడిటర్లు: జీతము నెలకు రు. 160-10-300 స్కేలులన్నూ, మరియు కమిషనువారిచే నిర్ణయింపబడు అలవెన్సులు.

కనీస యోగ్యతలు: (i) బికామ్ లేక జి. డి. బి. లేక జాయిలర్ డిగ్రీ—ఎకనమిక్స్ లేక స్టాటిస్టిక్సులతో పరీక్ష అయి యుండవలెను. (ii) హిందీ చదువను భాషయను వచ్చియుండవలెను. మరియు/లేదా తెలుగు మరియు/లేదా అరబము వచ్చియుండవలెను.

వయస్సు: 35సం॥లపైన వుండరాదు.

కనీస అనుభవము: గవర్నమెంటు లేక రు పెద్ద కంపెనీల యందైనను, కనీసము 5 సం॥లు అకౌంట్సు పద్ధతి తెలిసియుండ వలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు తమ స్వంతి ఖర్చు మీద ఇంటర్వ్యూకు హాజరు కావలెను. ప్రభుత్వపు ఉద్యోగులు దరఖాస్తుచేయదలచినచో, తాము పనిచేయుచుండు సంస్థద్వారా దరఖాస్తు పంపించవలెను. ప్రభుత్వ ఉద్యోగులకు యోగ్యతలు పట్టి విడివిడిగా ఆలోచించి, డిప్యుటేషన్ అలవెన్సు క్రింద 20% వరకు మంజూరు చేయవచ్చును. ఉద్యోగము నుండి విరమించిన వారుకూడా, తగిన యోగ్యతలు,అనుభవము కలిగియుంటూ. ఉద్యోగమరతులన్నియు సంతృప్తిపరచ గలిగియున్న యెడల, దరఖాస్తు చేయవచ్చును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు కాకినాడ హెడ్ క్వార్టర్సుగా పనిచేయవలసియుండును. కానీ, వారు ఆంధ్రప్రదేశ్ లో విరివిగా తిరుగవలసియుండును. మరియు వారు ఇండియాలోని యితర జోనల్ హెడ్ క్వార్టర్సుకు కూడా బదిలీ చేయబడవచ్చును.

దరఖాస్తులు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,ఆల్ ఇండియా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, పోస్టుబాక్సు నెం. 482, బొంబాయి-1 కి 21-8-57 తేదీలోగా దరఖాస్తులు చేరునట్లు పంపవలెను. దరఖాస్తుదారు యోగ్యతలు అనుభవముతో పాటు,పుట్టినతేదీ,మాతృభాష, డిగ్రీ పొందిన తేదీ, వివిధ పుస్తకములలో పొందిన మార్కుల వివరములు, డిగ్రీ పొందిన యూనివర్శిటీ పేరు, తెలుపవలెను. DA-735(21)

అడవులపై రాబడిలో రు. ఒక కోటి అభివృద్ధి

ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని వ్యవసాయ మంత్రి భావం

భద్రాచలం, మార్చి 6: "అటవీ సంపద శాఖ ఆదాయం ఇదివరకుకంటే ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు పెరిగింది. అడవులలో రోడ్డు రవాణా సౌకర్యాలను ఏర్పాటుచేసి బరువైన కలపను చేరవేయటానికి ఏనుగలను కొనటంవంటి పనులను చేసినట్లయితే రానున్న ఐదు సంవత్సరాలలోను ఈ ఆదాయం మరో రెండుకోట్ల రూపాయిల వరకూ పెరుగుతుంది." అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు.

మంత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా ఇలా చెప్పారు: "ఆంధ్రప్రదేశ్ లోని అడవులలో అనేక విలువగల కలపలున్నాయి. వీటిలో ముఖ్యంగా తిందుక, చందనం మొదలైనవి చాలా ముఖ్యమైనవి. విదేశాలలో వీటికి మంచి గిరాకీ ఉన్నది. ఇప్పుడు అనవసరంగా వృథా అవుతున్న వెదురువంటివికాగజ్ నగరంలో కాగితాల ఫ్యాక్టరీ వినియోగించుకోగలరు. సేలేరు మొదలైన నదులలోగల అభ్యంతరాలను (గట్టలను) తొలగించి వీటిద్వారా సరాసరి గోదావరినదిలోకి కలపను పంపేందుకు యోచన సాగుతోంది. దట్టమైన అడువులలోకి సైతం రహదారులు వెయ్యాలి. భద్రాచలం, అదిలాబాద్, నల్లమలై ప్రాంతాల అడవులలోని బరువైన కలపను చేరవేయటానికి కనీసం ఆపనులను సాధ్యమైనంతతొందరలో కావాలి...ఇవన్నీ కూడా బాగా ఖర్చుతో కూడిన పనులు. అయినా వీటిని అమలు జరుపుతేనే కాని అటవిశాఖ ఆదాయం పెరగదు."

"రాష్ట్రంలోని అడవులలో అమూల్యమైన అనేక ఔషధద్రవ్యాలుకూడా ఉన్నాయి. వీటివల్ల చాలా డబ్బు చేసుకోవచ్చును. త్వరలో మనం ఇతర రాష్ట్రాలకు లేకుండ సరళరా కొయ్య గలుగుతాం. ప్రస్తుతానికిమాత్రం మనం బయట నుంచి దిగుమతి చేసుకోకుండా సరిపోతుంది. కలపను కావలసినవిధంగా తయారుచేసుకోవటానికి పనికివచ్చే చిన్నా పెద్దా యంత్రాలను కొనవలెనని ప్రభుత్వం యోచిస్తోంది."

(స్వ. వి.)

బుక్కాయపల్లెలో అగ్నిప్రమాదం

20 వేల రూపాయల ఆస్తి నష్టం

ప్రొద్దుటూరు, మార్చి 7: ప్రొద్దుటూరు తాలూకా బుక్కాయపల్లె గ్రామంలో మార్చి 8 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించినట్లు తాలూకా రైతు సంఘాధ్యక్షులు శ్రీ ఆర్. చంద్రా ఓబులరెడ్డి తెలియపరచుతున్నారు. అర్ధరాత్రి సంభవించిన ఈ ప్రమాదంలో 55 పూరిళ్ళు, ఎనిమిది పశువులు, 100 బస్తాల ధాన్యము తగులబడిపోయినవి. నష్టపడిన వారు అందరు పేదరైతులు. నష్టం దాదాపు 20 వేల రూపాయలవరకు ఉంటుందని అంచనా వేయడమైనది.

ప్రభుత్వం వెంటనే దర్యాప్తుచేసి నష్టపడిన వారికి సహాయం చేయడానికి సత్వరమే చర్యలు జరపాలని శ్రీ ఓబుల రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

వెంకటాయపాలెంలో అగ్నిప్రమాదం

భద్రాచలం, మార్చి 7: ఇక్కడికి 30 మైళ్ళదూరంలో ఉన్న వెంకటాయపాలెం గ్రామంలో మార్చి 8 వ తేదీని శ్రీ కొరం కన్నయ్య గృహం పూర్తిగా తగులబడి పోయినది. దాదాపు నాలుగు వేల రూపాయల నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది. గ్రామంలోని వారు వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పి చుట్టు ప్రక్కల ఇళ్ళు తగులబడకుండా నిరోధించారు. (స్వ. వి.)

గుంతకల్లులో 50 పూరిళ్లు దగ్ధం

గుంతకల్లు మార్చి 7: ఇక్కడి మిల్లు ప్రాంతంలో కార్మికులు నివసించే పూరిళ్ళు 50 మార్చి 4 వ తేదీని తగలబడి పోయినవి. మిల్లు అధికారులు ఆశ్రయంలేకుండా పోయిన కార్మికులకు ఇతగులపు ధన సహాయం చేయడానికి వసతి కల్పించడానికి కృషిచేస్తున్నారు. మిల్లు కార్మికులు ఒకరోజు జీతం విరాళం ఇచ్చారు. ప్రాణనష్టం సంభవించలేదు.

ఎన్నికల్లో పోటీకోసం ఉద్యోగానికి రాజీనామా

బందరు, మార్చి 7: పురపాలక సంఘానికి 11 వ వార్డు నుంచి జరిగే ఉపఎన్నికలో అభ్యర్థిగా పాల్గొనేందుకు జిల్లాకోర్టు సంక్షిప్తలేఖకులు శ్రీ మర్రి దయానిధి తమవుద్యోగానికి రాజీనామా ఇచ్చారు.

వీరికి పోటీ సుమారు పాలందరు పేరు పోస్టుల్లేవారు. పక్షికు బిల్లాజట్టి శ్రీ యస్. ఓబులరెడ్డి అభ్యర్థిత్వ వేశారు (స్వ. వి.)

ఒకేవస్తువుపై క్రయ విక్రయ పన్ను

హైకోర్టులో దరఖాస్తు

హైదరాబాదు, మార్చి 8: హైదరాబాదులోని అమ్మకంపన్నుల వసూలు శాఖ కమిషనరుపై రెడీహిల్స్‌కు చెందిన బీడివ రక్షకుడు హాజీ సయ్యద్ హుస్సేన్ తెచ్చిన దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ భీమశంకరం బాబులు చేసుకుని 1953-54 వ సంవత్సరానికి దరఖాస్తుదారు చెల్లించవలసినపన్ను బకాయిల వసూలును తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తరువులు ఇచ్చారు.

1953—54 వ సంవత్సరానికి దరఖాస్తుదారు మొత్తం రు 17 వేలు అమ్మకంపన్ను చెల్లించాలని హైదరాబాదులోని 2 వ మండల అమ్మకంపన్ను శాఖ అధికారి నిర్ణయించారు. పొగాకు కొనుగోలుపన్ను, బీడీలు చుట్టే ఆకు పన్నుకూడా ఈమొత్తంలో ఉన్నవి; బీడీల అమ్మకంవల్ల వచ్చేమొత్తంపై అమ్మకంకూడా ఈ మొత్తంలో చేర్చారు.

దరఖాస్తుదారుని వాదన ఇట్లా ఉన్నది: పొగాకునూ, బీడీలుచుట్టే ఆకులనూకొని, వాటిని ఏమీమార్చకుండానే బీడీలు తయారుచేయిస్తాను. అంటే మార్చేమీలేకుండానే పొగాకునూ, బీడీలఆకునూ, బీడలరూపంలోనే నేను అమ్ముతున్నాను. కొనుగోలు పన్నువిధించిన సరుకుపై హైదరాబాదు అమ్మకంపన్ను చట్టంలో రక నిబంధన ప్రకారం అమ్మకంపన్ను విధించరాదు. ఈవిధంగా ఒకేసరుకుపై కొనుగోలు పన్ను, అమ్మకంపన్నూ విధించే అధికారం అమ్మకం పన్నుశాఖకు లేనే లేదు."

దరఖాస్తుదారునివాదన అమ్మకంపన్నుశాఖ డిప్యూటీ కమీషనరు, కమిషనరూ తోసిపేయగా అప్పుడు దరఖాస్తును తీసుకువచ్చారు. దరఖాస్తును న్యాయమూర్తి బాబులుచేసుకుని పన్ను బకాయి వసూలును తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తరువులు ఇచ్చారు.

నడుపూరులో దొమ్మి

ఇద్దరికి బరిసెపోట్లు

బందరు, మార్చి 7: నడుపూరు అగ్రహారం సివారు హరిజనవాడలో గత రాత్రి రెండు వర్గాలమధ్య దొమ్మి జరిగి ఇద్దరు చాలా తీవ్రంగా బరిసెపోట్లకు గురియైనారు. వీరిద్దరిని ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు. వీరి వద్దనుంచి మరణ వాజ్మూలం తీసుకున్నారు.

ప్రొద్దుటూరులో గడియారాల దొంగతనం

ప్రొద్దుటూరు, మార్చి 3: మార్చి 1 వ తేదీరాత్రి ఇక్కడి మెయిన్ బజారులోని గడియారాల దుకాణంలో దొంగలుపడి, దాదాపు 1,000 రూపాయల విలువకలిగిన చేతిగడియారాలు, 40 రూపాయల రొక్కము ఎత్తుకొని పోయారు.

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. సీతారామరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

ఆదోని ప్రత్తి వేరుశనగ ధరలు

ఆదోని, మార్చి 4: ఈ నెల 2 వ తేదీలో అంతమైన వారానికి ఇక్కడ ప్రత్తి - వేరుశనగ ధరలు యిలావున్నాయి.

అరపుట్టి ప్రత్తి (392 పౌ)

ముంగారి	రు 142-0-0 రు 151-0-0
ఫారం	రు 155-8-0-రు 165-0-0
లక్ష్మి	రు 195-0-0 రు 215-0-0

అరపుట్టి దూది (392 పౌ)

ముంగారి,	—
ఫారం	రు 385-0-0
లక్ష్మి	రు 395-0-0

ప్రత్తి గింజలు 1 రూపాయికి

ముంగారి	10 పౌ
ఫారం	8½ పౌ
లక్ష్మి	9½-10 పౌ

వేరుశనగ 1 మణుకు (28 పౌ)

పిలర్స్	రు 6-5-3 రు 6-12-0
కోరమాండెల్	రు 6-4-8 రు 6-11-0
వేరుశనగ గింజలు 1 పుట్టి (531 పౌ)	రు 156-రు 161

ప్రధాని అంతరంగిగా నటించినందుకు శిక్ష

విజయవాడ స్టేషన్ అధికారిని మోసగించిన ఫలితం

విజయవాడ, మార్చి 8:- ప్రధాని అంతరంగికునిగా వ్యవహరిస్తున్నట్లు నటిస్తూ కేంద్ర అపరాధ పరిశోధన శాఖకు చెందినవాడినని అబద్ధాలుచెప్పి, విజయవాడ రైల్వేస్టేషన్ సూపరింటెండెంటును మోసగించి 8 రైల్వేవాగన్‌లు మంజూరుచేయమని వత్తిడిచేసి వాటిని వర్తకులకు ఒక్కొక్కటి రు 100 లకు యిప్పించ ప్రయత్నించిన నైజాం గణపతిరావు అనే ఒక "కైంకర్యం"కు ఏడాది కఠినశిక్షను విధిస్తూ అడిషనల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటు నేడు తీర్పు చెప్పారు.

ఇతను తను పనిచేసే ముద్రణాలయంలో 'విజిటింగ్ కార్డులు' తన పేరుగల ఉత్తరాలు అచ్చువేసి వాటిని అధికారులకు, ప్రముఖులకు చూపి మోసగించడం ప్రారంభించాడు. గతఏడాది మే 10 తేదీన రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ వద్దకు వెళ్లి తాను ప్రధానికి అంతరంగికుడనని, అపరాధ పరిశోధక శాఖకు చెందినవాడనని చెప్పి నమ్మించి 8 రైల్వేవాగన్‌లు మంజూరుచేయమని నచ్చజెప్పగలిగాడట. సరుకుల రవాణాకు అవసరమైన యీ వాగన్‌లను ఒక్కొక్కటి రు 100 చొ॥ ఇప్పిస్తానని వర్తకులకు హామీనిచ్చాడు. వారు డబ్బు యిచ్చేవారేగాని ఇంతేలా ఇతను మోసగాడని వార్తవచ్చిందట. వంటనే అరెస్టయ్యాడు.

ఈవిధంగా ఇతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులను సమీపించి పనులు చెయించుకుని వర్తకులను మోసగిస్తూవున్నాడనికూడా బయల్పడింది.

నేరస్థశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. సుబ్రహ్మణ్యం ఇతనిపై నేరారోపణ చేశారు. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వి. హనుమంతరావు కేసును నిర్వహించారు.

హిందీప్రచార చరిత్ర

కార్యదర్శి విజ్ఞాపన

తెనాలి, మార్చి 9: ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య ఇలా ప్రకటిస్తున్నారు:

ఇప్పటికి రమారమి 40 ఏళ్ళ నుంచీ ఆంధ్రదేశంలో హిందీప్రచారం మహోత్సాహంతో నడుస్తున్నది. నేడు ఆంధ్ర దేశంలో సుమారు రెండువేల మంది హిందీ ప్రచారకులు తమ తమ ప్రాంతాలలో ప్రచారంచేస్తున్నారు. గ్రామాలలో హిందీ ప్రేమీ మండలులు పనిచేస్తున్నాయి. ప్రభుత్వంకూడ హిందీ ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తున్నది.

ఈ తరుణంలో ఆంధ్ర ప్రాంతములోని హిందీ ప్రచార చరిత్రను హిందీలో వీలయినంత సమగ్రంగా ప్రచురింప వలెనని ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘం సంవత్సరాలు నుంచీ కృషి చేస్తున్నది. ఈ ప్రయత్నములో తమ ప్రచార వివరాలు, ఫొటోలు పంపి మాకు పూర్తిగా తోడ్పడ వలసినదని ప్రచారకులకు వ్రాయడమే గాక, పత్రికలలో ప్రకటనలు చేశాము. ఇప్పటికి మాకు ఆరువందలమంది హిందీ ప్రచారకులనుంచి వివరణలు, మూడు వందలకు పైగా ఫొటోలు చేరినాయి. కొన్ని హిందీ ప్రేమీ మండలులనుంచి ఫొటోలు, వివరాలు చేరినాయి.

చరిత్ర ముద్రణ ప్రారంభించాము. అకారాదిగా ముద్రిస్తున్నాము. ఇప్పటికి 'క' కారము పూర్తికావచ్చింది. అయినా పరిశిష్టంలో అలస్యంగా వచ్చిన వివరాలను,ఫొటోలను ముద్రింపదలచాము.

కాబట్టి అనేక పాఠశాలల్లోను, కళాశాలల్లోను పనిచేస్తున్న హిందీ పండితులకు, గ్రామాలలో పనిచేస్తున్న హిందీ ప్రచారకులకు మా విన్నప మేమనగా, ఇప్పటికయినా ఈ క్రింద తెలిపిన విధముగా తమ వివరాలను, ఫొటోలను శీఘ్రంగా పంపి మాతో సహకరింప వలసినదని వేడుకొంటున్నాము. ప్రేమీ మండలులు కూడా పంపవలసినదని ప్రార్థన. ఈ నెలాఖరు వరకూ మాత్రం వాటిని స్వీకరించగలము.

ప్రచారకుని పేరు, యోగ్యతలు, పుట్టిన తేదీ, జన్మస్థలం, స్థాయీ చిరునామా, ప్రచారారంభ తేదీ, ప్రచార కేంద్రాలు, వర్తమాన కార్యక్షేత్రం, ప్రమాణిత ప్రచారక సంఖ్య, విశేష అభిరుచి, రచనలు, ఇతర విశేషాలు.

కత్తిపాలు అమ్మినందుకు నాలుగుమాసాలు శిక్ష

రు 100 జరిమానా

తాడేపల్లిగూడెం, మార్చి 7: కత్తిపాలు అమ్మిన నేరానికి వేమూరి సూర్యనారాయణ అనే వ్యక్తికి కొవ్వూరు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ శ్రీ డి. జగన్నాథరావు 4 మాసాలు కఠిన శిక్ష, రు 100 జరిమానా విధించారు.

ఈ పట్టణానికి చెందిన పారిశుద్ధ్యశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు నేరాన్ని ఆరోపించారు. (స్వ. వి.)

గర్భిణీ స్త్రీ ఆత్మహత్య

మద్రాసు, మార్చి 9: పరోజా అనే 28 యేళ్ళ గర్భిణీ నిన్న అగరం గ్రామంలో నూతిలో పడి ప్రాణత్యాగం చేసింది- అనిపిం ఉబ్బసం రోగంతో బాధపడుతూ ఉండేవదని తెలుస్తున్నది.

దేశంలో ప్రజాస్వామ్యం నెలకొల్పింది కాంగ్రెసు

ఎన్నికలలో గెలిపించటం ప్రజల విధి అని విద్యామంత్రి ప్రసంగం

భద్రాచలం, మార్చి 6: "దేశంలో ప్రజాస్వామ్యం నెలకొల్పింది కాంగ్రెసుసంస్థ. దానికి నాయకుడు శ్రీ నెహ్రూ. ఆయన నాయకత్వాన్ని బలపరిచటం ప్రజలవిధి." అని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. సి. పట్టాభిరామారావు నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:— "మహాత్ముని నాయకత్వాన మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. శ్రీనెహ్రూ నాయకత్వాన దారిద్ర్య నిర్మూలనకు కృషిచేస్తున్నాం. ప్రగతి పంచవర్ష ప్రణాళిక ద్వారా ఇప్పటికే ఎంతో అభివృద్ధిని సాధించాం. రెండవ ప్రణాళిక ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుంది. కమ్యూనిస్టులు మాత్రం పరిస్థితులను అర్థంచేసుకోరు. వారికి ఈ అభివృద్ధి ఏమీ కనుపించదు. శ్రీ నెహ్రూను, కాంగ్రెసు ప్రభుత్వాలను విమర్శించటమే వారిపని."

"1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికలు గాలివాన వంటివి. ఆనాటి ఆంధ్రప్రజ కమ్యూనిస్టులకు ఎక్కువ ఓట్లు వేశారు. ఫలితం ఎక్కువమంది కమ్యూనిస్టులు ఎన్నికయ్యారు. ప్రభుత్వం 5 సంవత్సరాలకు మించి పనిచేయలేకపోయింది. అయినా ఈ మూడు సంవత్సరాలలోను కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నో మంచిపనులు చేసింది. సుమారు 600 గ్రామాలకు విద్యుద్ధ్వక్తి సరఫరా చేయటం, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పటం, విశాఖలో ఇంజనీరింగు కళాశాలను ఏర్పాటు చెయ్యటం మొదలైనవి వీటిలోనివి."

"1955 సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికలలో కమ్యూనిస్టుల పని తారుమారు అయింది. వారిలో వారికి వీరికిలు బయలుదేరాయి. ప్రజలు వీరి లోటుపాట్లను గుర్తించారు. అందువల్ల మొత్తం 18 మంది కమ్యూనిస్టులు మాత్రమే ఎన్నికయ్యారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. యువకుడు శ్రీ సంజీవరెడ్డి నాయకుడై సుస్థిరమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని రూపొందించారు."

"భద్రాచలం ప్రాంతం బాగుపడాలంటే దేశక్షేమం కావాలనుకుంటే మీరు శాసనసభకు శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని పార్లమెంటుకి శ్రీ నెహ్రూ నాయకత్వాన్నీ బలపరిచే కాంగ్రెసు అభ్యర్థులనే ఎన్నుకోవాలి."

"కొందరు పాఠశాలల ఉపాధ్యాయులు కమ్యూనిస్టులకోసం ప్రచారం చేస్తున్నారని తెలుస్తోంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పవలసినవారే కానీ రాజకీయాలతో జోక్యం పెట్టుకోరాదు. అలాచేస్తే వారి ఉద్యోగాలకే ప్రమాదం కలుగవచ్చునే విషయాన్ని వారు మరచిపోరాదు."

శ్రీ పట్టాభిరామారావు మూడు రోజులపాటు దుమ్మగూడెం, చెర్ల, వెంకటాపురం, పేరూరు, చోడవరం, గొమ్ముకోయగూడెం, చట్టి, పరశరామచంద్రపురం మొదలైన గ్రామాలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులకోసం ప్రచారం చేశారు. శ్రీయుతులు కె. కొండలరావు, పి. సత్యం, పి. రామిరెడ్డి, ఎన్. వెంకటేశ్వరరావు, ప్రభృతులు ఆయనవెంట వెళ్ళారు. ప్రతిచోట ప్రజలు వారికి స్వాగతం చెప్పి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

విద్యామంత్రికి కుంటలాకా కాంగ్రెసుసంఘం తరఫున ఒక వినతిపత్రం సమర్పించారు. రాజమండ్రి-భద్రాచలం ట్రంకురోడ్డును కలిపేందుకు చట్టినుంచి చిడుమూరుకీ, చిడుమూడు మూరునుంచి కుంటకూ రహదారులు వెయ్యాలనీ, ఈ ప్రాంతంలో కలప వ్యాపారం విరివిగా సాగుతుంది కాబట్టి వీటి అవసరం చాలా ఎక్కువగా ఉండగలదనీ వినతిపత్రంలో నివేదించారు. చిడుమూరులో అటవిశాఖ కార్యాలయాన్నీ పోలీసుస్టేషనునీ కూడా నెలకొల్పాలని కోరారు. పైగోడ్లనిర్మాణాలు జాతీయ రహదారులశాఖ నిర్వహించవలసి ఉన్నందున వాటినిగూర్చి వారికి ప్రభుత్వం తెల్పగలదని మంత్రి హామీఇచ్చారు.

(స్వ. వి.)

కమ్యూనిస్టులప్రచారానికి మోసపోకండి

చినన్నల్లబెల్లి కోయవారికి వ్యవసాయమంత్రి హితవు

భద్రాచలం, మార్చి 6: "స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రథమంగా మీరంతా శ్రీ అల్లూరి సీతారామరాజు నాయకత్వాన పాల్గొని ఉత్తమ భారత పౌరులుగా నిరూపించుకున్నారు. ఇప్పుడు కమ్యూనిస్టులుచేస్తున్న దుష్ప్రచారానికి మోసపోయి మన దేశాన్ని మరో దేశంయొక్క ఉపగ్రహంలాగ చేసేందుకు సిద్ధపడవద్దని మీకు మనవి చేస్తున్నాను. దేశాభ్యుదయానికి ఇంతవరకూ ఎంతో కృషి చేసిన కాంగ్రెసు సంస్థనే మీరంతా బలపరచాలి." అని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న చిన నల్లబెల్లి గ్రామంలో కోయవారి సుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

మంత్రికి ఆయనవెంట వచ్చిన ఇతర కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ మట్టా ధర్మయ్య స్వాగతం చెప్పారు. కోయజనుల తరఫున శ్రీ మట్టా రామచంద్రయ్య శ్రీ తిమ్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దానిలో ఇలా ఉంది. "నిలకడలేని ప్రకృతి పరిస్థితులను నమ్ముకుని కోయవారు ఈ ప్రాంతంలో వ్యవసాయం చేసుకుని బ్రతుకు తెరువు సంపాదించుకుంటున్నారు. ఇంతవరకూ ప్రభుత్వం పట్టించుకోనందువల్ల కనీసం ఒక చిన్న నీటి పారుదల పథకమైనా ఇక్కడ అమలు జరగలేదు. ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధవహించి రెండుమూడు గ్రామాలకు కలిపి కనీసం ఒక్క చెరువు నైనా త్రివ్వించాలి. కోయ రైతులు వ్యవసాయపు పనులకోసం స్థానికంగా ఉండే షాహూకార్లదగ్గర అప్పులు తీసుకుంటున్నారు. వీరు వసూలు చేస్తున్న వడ్డీలు చాలా ఎక్కువగా ఉంటున్న కారణాన రైతు ఒకసారి అప్పుచేయవలసివస్తే తిరిగి ఋణం విముక్తుడు కావటం దుర్లభంగా ఉన్నది. ఈ విషమ పరిస్థితిని తొలగించేందుకు ప్రభుత్వం స్వయంగా పెట్టుబడిపెట్టి "మన్యపాంత వ్యవసాయదారుల సహకార సంఘం" ఏర్పాటు చెయ్యాలి. ఈ సంస్థను నెలకొల్పేముందు మొత్తం మన్యప్రాంతాన్ని అంతా సర్వే చేయించాలి. ఈ విధంగా చేయించే పక్షాన న్యాయంగా కోయవారి పొలాలేవో, ఇతరులవేవో తెలియటమేకాక ప్రభుత్వ ఆదాయం రు 70 వేలనుంచీ రు 7 లక్షల వరకూ పెరుగుతుంది."

మంత్రి వినతి పత్రాన్ని సానుభూతితో పరిశీలించి వచ్చే ఐదు సంవత్సరాలలో కోయవారి ఇబ్బందులన్నీ తొలగించేందుకు కృషి చెయ్యగలమని హామీ ఇచ్చారు. అనంతర ఆయన ఏడుగుట్టాలపల్లి గ్రామాన్ని సందర్శించారు.

కాంగ్రెసు విజయం దేశానికి ప్రతిష్ఠ

ప్రగడకోటయ్య విజ్ఞప్తి

నిడుబ్రోలు, మార్చి 9: "కాంగ్రెసుకు ఇచ్చే ప్రతిఓటు దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. అంతే కాదు. ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠ ఇనుమడించడానికి కూడా దోహదం ఇస్తుంది." అనిఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య తెనాలి లోక్‌సభ నియోజకవర్గంలోని పెదరావూరు గ్రామంలో జరిగిన బహిరంగసభలో చెప్పారు.

శ్రీ కోటయ్య ఇంకా ఇలా చెప్పారు. ఈలోక్‌సభ ఎన్నికల ఫలితంమీద దేశ ప్రతిష్ఠ ఆధారపడి ఉన్నది. కాంగ్రెసును బలపరచడం ప్రజలు అందరి విధి. కాంగ్రెసును పండితనెహ్రూ నాయకత్వాన్ని బలపరచుతున్నామని ప్రజలు ప్రపంచానికి నిరూపించవలసి ఉన్నది."

శ్రీయుతులు కోటయ్య, ఆలపాటి వెంకటరామయ్య, దామెర్ల సుబ్బారావు, ఇంటింటికీ తిరిగి కాంగ్రెసు ప్రచారం సాగిస్తున్నారు.

తెనాలి నియోజకవర్గంలో కాంగ్రెసుకు మెజారిటీ తప్పక లభించగలదని తెలుస్తున్నది.

మార్చి 11 వ తేనాలి శాసనసభా నియోజకవర్గంలో పోలింగుజరుగుతుంది. ఓట్ల లెక్కింపు మొదట బాపట్లలోను, తరువాత తెనాలిలోను జరుగుతుంది. బాపట్లలో మార్చి 18 వ పొన్నూరు, పరచూరు, బాపట్ల, చీరాల శాసనసభా నియోజకవర్గాలలో పోలు అయిన ఓట్లు, 15 నుంచి తెనాలిలో దుగ్గిరాల, వేమూరు, తెనాలి శాసనసభా నియోజకవర్గాల ఓట్లు లెక్కించి ఫలితం తెనాలిలో ప్రకటించడం జరుగుతుంది.

(స్వ. వి.)

బందరు, మార్చి 2: అవిభక్త కృష్ణా రాష్ట్రంలో పబ్లిక్ వర్క్సుశాఖ చీఫ్ ఇంజనీరు హోదాలో పనిచేసి, ఉద్యోగం నుంచి విరమించి, ఈ గ్రామంలో ఉన్న శ్రీ టి. శివయ్య ఫిబ్రవరి 24 వ తేదీని మృతి చెందారు. వారి వయసు 65 సంవత్సరాలు. శ్రీ శివయ్యకు భార్య ఒక కుమార్తె,కుమారుడు ఉన్నారు. (స్వ. వి.)

అనిఫ్ నగరం నియోజకవర్గం

ప్రజలకు ఎర్రమిల్లి నరసింహారావు విన్నపి

సికింద్రాబాదు, మార్చి 4: అనిఫ్ నగరం నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న శ్రీ బద్దూరి బసవరాజును బలపరచ వలసిందని నిన్న నాంపల్లిలో జరిగిన బహిరంగసభలో ప్రజలకు శ్రీ ఎర్రమిల్లి నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నరసింహారావు తమ ప్రసంగంలో శ్రీ బసవరాజు కార్మికమంత్రిగానూ, ప్రజా నాయకుడుగానూ చేసిన సే

గాజాలో సమితి సహాయ సంఘానికి పాలనాధికారం

హామర్షెల్డ్ నివేదికలో సూచన:

ఇజ్రేల్ వైతొలగినట్లు ప్రకటన

న్యూయార్కు, మార్చి 8: ఈజిప్టు భూభాగంనుంచి ఉపసంహరించాలని ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను ఇజ్రేల్ పూర్తిగా అమలు జరిపిందని, కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ సమితికి నివేదిస్తూ, గాజాలో అరబ్ శరణార్థుల కోసం సమితి నియమించిన సమితి సహాయ సంఘం సహాయ కార్యక్రమంతోపాటు "అధిక బాధ్యతలను"కూడా వహించడానికీ, గాజా వ్యవహారాల నిర్వహణలో సమితి సైన్యానికి సహాయపడ్డానికీ, ఆ సంఘం అధ్యక్షుడు సమ్మతించారని శ్రీ హామర్షెల్డ్ తెలియచేశారు.

అంటే గాజాలో పరిపాలనాధికారాన్ని ఈ సంఘం స్వీకరిస్తుందని సమితి వర్గాలు అర్థం చెపుతున్నారు. ఈ సంఘం పరిపాలనపై డా॥ రాల్ఫ్ బంచ్‌ను పర్యవేక్షకుడుగా నియమిస్తారనికూడా ఈ వర్గాలవారివల్ల తెలుస్తున్నది.

ఇజ్రేల్ సేనలను ఉపసంహరించినదని సమితికి నివేదిస్తూ ఇంకా ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి కృషి చెయ్యగలరని శ్రీ హామర్షెల్డ్ సమితికి తెలియచేశారు. ఈ ప్రాంతానికి సంబంధించిన వారితో సంప్రదించవలసిన అగత్యం ఉన్నదన్నారు. (అయితే కైరో కేంద్రంగా పనిచేస్తున్న ఏర్పాట్లు ఉన్నవేమో తెలియపరచలేదు.)

గాజాలో సమితి సైన్యానికి ఇజ్రేలీల సైనిక పరిపాలనాధికారాలను అప్పగించివేశారని చెప్పారు. సమితి సైన్యానికి సహాయంగా, సమితి నియమించిన అరబ్ శరణార్థి సహాయసంఘం కార్యకలాపాలను పెంచడానికి ఆ సంఘం అధికారి శ్రీ హెన్రీ లాబలాస్ సమ్మతించినట్లూ, శ్రీ లాబూస్ కొద్ది రోజుల్లో న్యూయార్కునుంచి బయలుదేరతారని తెలుస్తున్నది.

గాజాలో తిరిగి ఈజిప్టు అధికారాన్ని మాత్రం నెలకొల్పనివ్వదని ఇజ్రేలీ విదేశాంగమంత్రి ఇటీవల స్పష్టంగా ప్రకటించారు.

శ్రీ హామర్షెల్డ్ తమ నివేదికలో సమితి సైన్యానికి సమితి కార్యాలయ ఉద్యోగులను అనుబంధించకలరని చెప్పారు. అనుబంధించడం అంటే ఏమిటో వారు వివరించలేదు.

డా॥ రాల్ఫ్ బంచ్‌ని పరిపాలనాధికారిగా నియమిస్తారని సమితి వర్గాలు చెప్పుతున్నారు. కాని వీరి [illegible] నివేదికలో

[illegible] సహాయసంఘానికి [illegible] కొడబ్బు

[illegible] అరబ్ శరణార్థుల సహాయ [illegible] ఏర్పాటుచేసిన సమితి సహాయ [illegible] ఇప్పుడు కొత్త బాధ్యతలు [illegible] పడడంవల్ల ఈ సంఘానికిగాను [illegible] సమితి సభ్యులు వాగ్దానాలిచ్చిన ధన మొత్తాలను వెంట వెంటనే [illegible] వలసిందని శ్రీ హామర్షెల్డ్ ఇవాళ [illegible]

గారు. పూర్తి తృప్తికలగనిమాట నిజమే కాని, సాధించినంతవరకు ఫలితాలకు తృప్తికలిగిందని ఆమె అన్నారు. అమెరికా ఇంకా గట్టి హామీలు ఇస్తుందని ఆశించిన మాట నిజమే. కాని అలాటి హామీలు రాలేదు. అయితే ఇకముందు ఇజ్రేల్ రక్షణా వసరంపట్ల నిర్లక్ష్యభావం ఉండబోదన్నారు.

గతనాలుగు మాసాలుగా ఇజ్రేల్ సాగించిన "రాజకీయ సమరం"లో ఇజ్రేల్‌కు మర్యాద మాట దక్కినవని అమెరికాలోని ఇజ్రేల్ రాయబారి శ్రీ ఆబా ఇబాన్ న్యూయార్కులో విలేఖరులతో అన్నారు.

సూయజ్ కాలువలో ఇజ్రేల్ తన రవాణా హక్కు అమలు జరుపుకోడానికి ఇప్పుడు అవకాశం లభించిందని వివరించారు.

సర్వసమాచారం తెలిసిన అమెరికా అధ్యక్షుడు ఇజ్రేలీ నౌకలకు సూయజ్ ఆటంకం ఉండదన్నారు కాబట్టి వారి మాట నమ్ముతున్నారని శ్రీ ఇబాన్ అన్నారు.

అకాబా సింధుశాఖ అంతర్జాతీయ జలమార్గం అని అమెరికా మొదలైన రాజ్యాలుచేసిన ప్రకటనలను ఇంతవరకూ ఎవరూ అధిక్షేపించలేదన్నారు.

ఇజ్రేల్-అరబ్ సంఘర్షణను నివారించడానికి వచ్చిన సమితి సైన్యం, సుస్థిరశాంతి నెలకొల్పేవరకూ గాజా అకాబాలనుంచి కదలనని శ్రీ ఇబాన్ అన్నారు.

ఈజిప్టుతో లీనానికి గాజాప్రజోద్యమం

సమితిసైన్యం వైఖరికి అరబ్‌ల ఆశాభంగం

గాజా, మార్చి 8: గాజాప్రాంతాన్ని ఈజిప్టుప్రభుత్వం అధికం చెయ్యాలంటూ అప్పుడే అక్కడిప్రజలు పెద్ద యెత్తున ఉద్యమం ప్రారంభించారు. నిన్న వేలాదిప్రజలు సమితిసైన్యాధికారుల కర్తవ్యాజ్ఞను ధిక్కరించి ఊరేగింపులు ఉత్సవాలూ జరిపారు. నిన్న సాయంకాలం మసీదులలో ప్రార్థనల అనంతరం ఒకచోట దాదాపు 50 వేలమంది ప్రజలు పెద్దబహిరంగ సభ జరిపి, గాజాలో అంతర్జాతీయాధికారం నెలకొల్పడానికి వీలులేదనీ, ఈజిప్టుతో వెంటనే లీనంచెయ్యాలనీ నాయకులు ప్రసంగాలు చేశారు.

ప్రజలపట్ల సమితిసైన్యం వైఖరికి ముఖ్యంగా ఇజ్రేల్ దాడిసమయంలో గాజానుంచి పారిపోయినవారిని తిరిగి రాకుండా అడ్డగించినందుకు వీరు ఆశాభంగం ప్రకటించారు.

పైగా సమితిసైనికులను బోదాచేసి మరికొనివ్వాలంటూ ఇజ్రేల్ గస్తీసైనికులు పట్టుబట్టినప్పుడు, నిరోధించకుండా సమితిసైనికులు ఒప్పుకున్నందుకు విచారం తెలిపారు.

ఇజ్రేలీలు గాజా అంతటా విచక్షణ లేకుండా మందుగనులు పెట్టినందువల్ల గాజాపౌరులు అనేకవందలమంది మృతి చెందారనీ, ఎక్కడెక్కడపెట్టారో కూడా వివరాలు సమితిసైన్యానికి తెలపకుండా వెళ్ళిపోయారనీ అరబ్ నాయకులు విమర్శించారు.

గాజాను అమెరికా ఆక్రమించాలనుకుని

నౌకాబలం పంపారని మేయరు కథనం

కైరో, మార్చి 8: ఇజ్రేల్ దాడి చేసి ఆక్రమించుకునేముందు, దాడి నివారించడంకోసం, గాజా ప్రాంతాన్ని అమెరికా ఆక్రమించుకోవాలని తలపెట్టి నౌకాబలాన్ని పంపిందనీ, అయితే ఈజిప్టు అధికారులతో సంప్రదింపులకు వీలు కుదరనందువల్ల అది జరగలేదనీ, ఇజ్రేలీ అధికారులు నియమించిన గాజా మేయరు శ్రీ రుష్డీ షాబా ప్రకటించారు.

అమెరికా పంపిన కబురు ఈజిప్టు ప్రభుత్వానికి అందలేదు కాని, యుద్ధవిరామ సంఘానికి చెందిన ఈజిప్షియన్ సభ్యునికి అందిందని శ్రీ షాబా తెలిపారు. ఇజ్రేలీ ఆక్రమణ సమయంలో గాజాకు చెందిన ప్రజలలో 3500 మంది మరణించారని శ్రీ షాబా తెలియచేశారు.

శ్రీ షాబా ఇవాళ సమితి సైనికాధికారులకు తమ మేయరు పదవికి రాజీనామా అందచేశారు. కాని, సమితి సైనికాధిపతి ఇంకా ఒకరోజు పదవి నిర్వహించాలని అడిగినందువల్ల శ్రీ షాబా ఇవాళకూడా మేయరుగా పని చేస్తున్నారు.

శ్రీ షాబా చెప్పిన సమాచారం గురించి వాషింగ్టన్‌లో అమెరికా దౌత్యశాఖాధికారులను విలేఖరులు ప్రశ్నించగా, అది పూర్తిగా అబద్ధం అని వారు చెప్పారట.

గాజాపైదాడికి రెండురోజులముందు మధ్యధరాసముద్రంలో గాజా తీరసమీపానికి ఏడు అమెరికన్ యుద్ధనౌకలు వచ్చి నిలిచిన మాట మాత్రం నిజం.

గాజా అంతటా ఇవాళ ప్రజలు వందలూ వేలుగా ఊరేగింపులు జరుపుతూ వుంటే, సమితి సైనికాధికారులు తుపాకులూ లాఠీలతో కాపలా కాస్తున్నారు.

ప్రజలు నాసర్‌కు జయజయధ్వానాలు చేస్తూ, నాసర్ మతిప్పు మరెప్పుడనీ అధ్యక్షుడుగా జ్ఞప్తిలోనుండదు అని నినాదాలు చేస్తూ వీధులలో తిరిగారు.

"సమితిసైన్యం అతిథులుగా వచ్చారే కాని ఆక్రమణ కారులుగా కాదు" అనీ, గాజాలో అంతర్జాతీయాధికారాన్ని సహించం" అనీ నినాదాలు చేశారు.

గాజా నగరంలో ప్రజలు కర్ఫ్యూను ధిక్కరించి ఊరేగింపులూ సభలూ జరిపారు. ప్రజలు నగరం అంతా నాసర్ చిత్ర పటాలతో అలంకరించారు.

సమితి సమావేశం మళ్లీ ప్రారంభ మవగానే ప్రసంగిస్తూ విజ్ఞప్తిచేశారు.

బ్రిటన్ ఇదివరలో ఇచ్చిన 40 లక్షల 40 వేల డాలర్లు కాక మరో 15 లక్షల డాలర్లు ఇస్తున్నట్లు ఇవాళ సమావేశంలో ప్రకటించింది.

సూయజ్‌లో ఇజ్రేల్ రవాణా హక్కు

ఇంక ఆక్షేపణ ఉండదని గోల్డామీర్ ప్రకటన

పారిస్, మార్చి 8: సూయజ్, అకాబాలలో ఇకముందు ఇజ్రేలీ నౌకల రవాణా హక్కుపట్ల ఆక్షేపణ ఉండబోదని, ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డామీర్ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఈజిప్టుపై ఇజ్రేల్ తీసుకున్న చర్యవల్ల అనుకున్న లక్ష్యాలు సిద్ధించాయని ఈమె అన్నారు. గాజానుంచి ఇజ్రేల్ మీదికి గొరిల్లా దాడులూ సరిహద్దులో అశాంతీ ఇంక ఉండవు. అక్టోబరు 29 ముందున్న స్థితి మళ్ళీ రాబోదు.

ఇంక ఇజ్రేల్ రక్షణావసరాన్ని ఆతర రాజ్యాలూ సమితీ నిర్లక్ష్యం చెయ్యడానికి వీలుండదు.

ఈజిప్టు ఆక్రమిస్తే మళ్లీ అశాంతి తప్పదు

గాజా ప్రాంతాన్ని ఈజిప్టు మళ్ళీ ఆక్రమిస్తే, అశాంతి తప్పదని శ్రీమతి గోల్డా మీర్ న్యూయార్కునుంచి బయలుదేరేముందు అక్కడ విలేఖరులతో చెప్పారు. ఈజిప్టు ఆక్రమిస్తే, ఇజ్రేల్ ఆత్మరక్షణకు తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

అమెరికాతో సంప్రదింపులవల్ల పూర్తిగా తృప్తికలిగిన తరవాతనే ఈప సంహరిస్తున్నారా అని విలేఖరులు అడి

సమితి సైన్యం కైరో ఆజ్ఞకు లోబడదు

కెనడా ప్రధాని ప్రకటన

అటావా, మార్చి 8: ఈజిప్టు చిత్తం వచ్చినప్పుడు సమితి సైన్యాన్ని జారిపోవాలంటే వెళ్ళిపోవలసిందే అనే కైరో ప్రభుత్వ వాదంతో తాము అంగీకరించరనీ, సమితిసైన్యం ఈజిప్టు ఆజ్ఞలకు లోబడదనీ, కెనడా పార్లమెంటులో ప్రధాని శ్రీ లూయీ సెంట్ లారెంట్ స్పష్టపరిచారు.

సూయజ్ కాలువ మరమ్మతు విషయంలో ప్రశ్నలకు జవాబిస్తూ సమితిలో అధికసంఖ్యకు అవసరాన్ని బట్టి వ్యవహరించడానికి సమ్మతించినప్పుడు బలప్రయోగం ఒక్కటే మార్గాంతరం అని ఇటీవల శ్రీ సెంట్ లారెంట్ అన్న మాటల ఆంతర్యం ఏమిటని ఒక సభ్యుడు అడిగారు. బలప్రయోగానికి సమితిదిగాలని తమ అర్థం కాదనీ, సమితి ఏమీ చెయ్యలేకపోతే ఇంక మార్గాంతరం రాజ్యాలు బలం ప్రయోగించడం తప్ప మరొకటుండదనీ తాము చెప్పినట్లు ఇవాళ వివరించారు. కాని ఈబలప్రయోగం అనేది తలపెట్టరానిదన్నారు.

సూయజ్ మరమ్మతు

కైరో, మార్చి 8: ఇస్మైలియా పద్దమునిగిఉన్న "ఎడార్ బాసెట్" లోపలేలుడు సామగ్రినితీసి జప్తీయన్లు తొలగించడం ప్రారంభించారు. తొలగించగానే సమితి మరమ్మతు సిబ్బందివచ్చి ఈ నౌకను లేవనెత్తుతాయి. నౌకను లేవనెత్తడానికి రెండు మూడు వారాలు పట్టుతుంది. ఇది తొలగితే కాని సూయజ్‌లో పడివేలటన్నుల నౌకలు ప్రయాణం చెయ్యలేవు.

సింహళం కమ్యూనిస్టు ప్రమాదానికి లోనైతే

భారతదేశం వశం చేసుకొంటుందని మాజీమంత్రి కొటిల్‌వాలా భావం

కొలంబో, మార్చి 9: అంతర్జాతీయ కమ్యూనిజం బారినుంచి సింహళాన్ని రక్షించుకోవాలంటే, మనం భారతదేశాన్ని ఆశ్రయం పొందవలసివున్నదా అంటూ సమిష్టి జాతీయపక్షం అధ్యక్షుడు సర్ కొటిలేవాలనేడు ఈ పక్షం వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసంలో ఒక ప్రశ్న వేశారు.

శ్రీ కొటిలేవాలా, ప్రధాన మంత్రి శ్రీ బండారు నాయకేమీదమధ్యే అక్కసు ప్రదర్శించారు. భారతప్రధాన మంత్రి రష్యా, చైనాలతో సాహసంగావుంటూ గూడా, భారత కమ్యూనిస్టులను ఎట్లా చూడాలో అట్లా చూస్తున్నారు. కొనిమన ప్రధానమంత్రి కమ్యూనిస్టులను మిత్రులక్రింద భావిస్తున్నాడు. కమ్యూనిస్టులకు ఇప్పుడు వారి యజమానులు డబ్బుగూడా ఇస్తున్నారు. నేను అధికారంలో వున్నప్పుడు అట్టిదేమీ సాగిందికాదు. ఇప్పుడు తెగసాగుతోంది. ఇది అంతా చూస్తూనేను ఎట్లా వూరుకోను? అంటూ శ్రీ కొటేలవాలా వాపోయారు.

సింహళంలో ఇట్లా కమ్యూనిస్టులేటులేగే తే, కానుగాని, తేవపక్షం గాని, లేకపోతే, తమ మల్లే "స్వతంత్ర ప్రజా స్వామ్యం" లో విశ్వసించు వున్న వాళ్ళుగాని. చూస్తూ వూరుకోలేరని భారతదేశం గూడా చూస్తూ వూరికోదని శ్రీ కొటేలవాలా గంభీరంగా ఉపన్యసించారు. తనకు దక్షిణంగా ఒక కమ్యూనిస్టు రాజ్యం లేవడం భారతదేశం ఇష్టపడదు. అప్పుడు సింహళాన్ని కమ్యూనిజంనుంచి రక్షించడానికి భారతదేశం ఈ దేశాన్ని తన కక్షుడీలోకి తెచ్చివాటెత్చుకోవచ్చు. అప్పుడు, ఇప్పటి దాకా భారతీయులు సింహళంలోంచి వెళ్ళిపోవాలంటున్న, శ్రీ బండారనాయకే, ఈ పాటమాని ఇంకోపాట పాడతారు అన్నారు.

చైనాలో సంతాన నిరోధకృషి

గర్భస్రావానికి ప్రభుత్వ అనుమతి

హాంకాంగ్, మార్చి 8: స్త్రీలు చర్భం ధరించడానికి నీలులేకుండా చేసే శస్త్రచికిత్స గర్భస్రావం న్యాయసమ్మతమేనని చైనా ప్రభుతత్వం ప్రకటించింది. గర్భస్రావం స్త్రీలకు హానికరమే. కాని జనాభా పెరుగుదలవల్ల కలిగే ప్రమాదాన్ని నివారించడానికి ఈచర్య తీసుకోవలసి వచ్చిందని చైనా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి లీచుహ్ చెప్పారు.

బతే, గర్భస్రావాన్ని, శస్త్రచికిత్సను ప్రభుత్వం ప్రోత్సహించదనీ, ఇది ప్రజలందరికీ అందుబాటులో ఉండకుండా ఉండేందుకుగాను శస్త్రచికిత్స చేయించుకొనేవారి సుండికొంత సొమ్ము వసూలు చేస్తారనీ ఆమె తెలిపారు.

చైనాలో జనాభా పెరుగుదలకు ఒక పద్ధతి అనుసరించకపోతే, దేశంలోని దారిద్ర్యాన్ని నిర్మూలించడం సులభం కాదన్నారు. జనాభా సాలీనా నూటికి రెండున్నర వంతుల చొప్పున అధికం ఔతూందనుకొంటే, 1962 నాటికి చైనాలో 70 కోట్ల ప్రజలకు పైగా ఉంటారన్నారు. ఈ జనాభాను 60 కోట్ల వరకూ నిలిపి వుంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని అవలంబించింది.

సంతాన నిరోధ ప్రచారానికిగాను ఇక్కడ ఒక సంతాన నిరోధ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

కాశ్మీర్ సమస్య సమితిలో వస్తే

అంతా బలపరుస్తారని సురవర్దీ ప్రగల్భం

కరాచీ, మార్చి 8: రష్యా వీటో చేసిన ఆంగ్లో-అమెరికన్ కాశ్మీర్ తీర్మానాన్ని కిన్నీ, అతర్వాతభద్రతామండలిఆమోదించిన 3 రాజ్యాల తీర్మానాన్నీ, భేదం ఏమీలేదని నేడు పాక్ ప్రధాని శ్రీ సురవర్దీ ఒక భాష్యాన్ని వెల్లడించారు.

అంతేకాక, ఈ సమస్య సర్వసభ్య సమావేశందాకాపోతే, అక్కడ అంతా గూడా పాకిస్తాన్‌కు విధిగా బలపరుస్తారన్న విశ్వాసాన్నికూడా ఈయన వ్యక్తంచేశారు. ఆంగ్లో-అమెరికన్ "స్వతంత్ర ప్రజాస్వామ్యాలన్నీ మనల్ని బలపరుస్తున్నాయి. సుప్రీంకౌన్సిలులో 100 కి 90 మనల్ని బలపరుస్తున్నాయి. ఆ సమావేశంలో ఇవి అన్నీ మనల్ని బలపరచినప్పుడు శ్రీ నెహ్రూ బాండుంగ్ సూత్రాలు, పంచశీల ఏమాత్రమో చూస్తాము అని శ్రీ సురవర్దీ తన మనస్సులోవున్న ఆక్రోశాన్నంతా వెళ్లగోసుకున్నారు.

నల్లవారికొక విశ్వవిద్యాలయం

దక్షిణాఫ్రికా శాసనసభలో బిల్లు

పరీక్షలు మాత్రం తెల్లవాళ్లే జరపుతారట

కేప్‌టౌన్, మార్చి 8: శ్వేతేతరులకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని దక్షిణాఫ్రికా విద్యాశాఖా మంత్రి జాన్ విల్జోయెన్ ప్రతిపాదించిన బిల్లుపై సోమవారం సాయంత్రం శాసనసభలో చర్చ ప్రారంభం ఔతుంది.

శ్వేతేతరులకు ప్రత్యేక కళాశాలలను నెలకొల్పాలనీ, ప్రస్తుతం జాతి వివక్షత లేని విట్‌వాటర్స్‌రాండ్ విశ్వవిద్యాలయంలో శ్వేతేతరులకు ప్రవేశం ఉండరాదనీ ఈబిల్లులో పేర్కొన్నారు. ఐతే, శ్వేతేతరులకు ఎన్ని కళాశాలలు నెలకొల్పుతారన్నది తెలియజేయలేదు. ఆఫ్రికనులకు జులులాండ్ నేటాల్‌లలోను భారతీయులకు డర్బన్, ఆఫ్రికాలోని కొన్ని జాతులకు ట్రాన్స్‌వాల్‌లోను, శ్వేతేతరుల కందరికీ కలిసి కేప్‌రాష్ట్రంలో ఒక కళాశాలను ఏర్పాటుచేస్తారని అనుకొంటున్నారు.

నేటాల్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న శ్వేతేతరుల వైద్య కళాశాలను ఈవిశ్వ విద్యాలయం నుండి వేరుచేస్తారు. ఇక ఈ విశ్వ విద్యాలయంలో ప్రత్యేకం శ్వేతజాతులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది.

శ్వేతేతరుల కళాశాలలో విద్యాప్రమాణాలస్థాయి తగ్గిపోకుండా ఉండేందుకుగాను, ఈ కళాశాలలలోని పరీక్షలను తెల్లవారికి చెందిన దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయం జరుపుతుందట.

అణ్వస్త్రప్రయోగ సంకల్పానికి నిరసన

బ్రిటిష్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు

టోక్యో, మార్చి 8: పసిఫిక్ సముద్రంలోని క్రిస్టమస్ దీవులలో బ్రిటన్ చేసే అణుబాంబు ప్రయోగాలకు నిరసనగా ఇక్కడి బ్రిటిష్ రాయబారి కార్యాలయం ఎదుట విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రదర్శన చేశారు. అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలు కలిసి ఒక సంఘంగాఏర్పడిఅణుబాంబు పరీక్షలను నిషేధించాలని వీరు నినాదాలు చేశారు.

ఈ అణుబాంబు పరీక్షలను మానివేయమని బ్రిటన్‌కు జపాన్ ప్రభుత్వం మూడోమారు కూడా విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిలో మరికొన్ని విషయాలను కూడా పేర్కొన్నారట.

కామన్వెల్త్ దేశాల ఆర్థికాభివృద్ధి

ప్రత్యేక సంస్థస్థాపనకు సంప్రదింపులు

లండన్, మార్చి 8: బ్రిటన్ పెట్టుబడిశక్తి సన్నగిల్లుతున్నందువల్ల, కామన్వెల్త్ దేశాలు బ్రిటిష్ వలసదేశాల ఆర్థికాభివృద్ధికిగాను ఒక ప్రత్యేక సంస్థకు, పెట్టుబడి సహకారానికిగాను ఒక కామన్వెల్త్ బాంకుఅనో, మరొకటో ఒక కేంద్ర ద్రవ్యసంస్థను స్థాపించే విషయమై బ్రిటిష్ప్రభుత్వం ఇతర కామన్వెల్త్ ప్రభుత్వాలతో సంప్రదిస్తున్నది.

అల్జీరియాలో యూరోపియన్ల అరెస్టు

అల్జీర్స్, మార్చి 6: అరబ్బుల పట్ల ఉదారభావంతో ప్రవర్తించే యిద్దరు యూరోపియనులను ఇవాళ ఫ్రెంచి పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ అల్జీర్స్ పురపాలక సంఘ సభ్యులు. వీరు జాతీయవాదులతో మాట్లాడుతున్నట్లుగా తెలియవచ్చిందట.

పోలీసులు ముగ్గురు క్రైస్తవ తామ చార్యుల ఇళ్లను సోదా చేశారు.

అల్జీరియా పరిస్థితి మెరుగైందట

పారిస్, మార్చి 7: విదేశాలనుంచి ఆయుధాలు, డబ్బు, అల్జీరియా విప్లవకారులకు అందుతున్నా-ఇప్పుడు అల్జీరియా పరిస్థితి మెరుగైందని అల్జీరియాలోని ఫ్రెంచి మంత్రి శ్రీ యం. రాబర్టులాకోస్టే ఫ్రెంచిమంత్రివర్గ సమావేశానికి నివేదించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. విప్లవకారులు సంఘభిన్నాభిన్నమవుతున్నట్లు లాకోస్టే వెల్లడించారట.



పోలీ ఏజంట్లు: ఎమ్. ఎస్. అబ్దుల్ వాలా అహమదాబాద్ 1.
(ఏజంట్లు: పి. కపోర్జమ్, అండ్ కం., బొంబాయి 2. Tel. 30575
ఏజెంటు: జే. బలభాయ్ అండ్ కంపెనీ, 260, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

పొగాకు వార్తలు

1956 వ సంవత్సరపు పంటనుంచి కొనుగోలు చేసిన దానికంటె, 1957 వ సంవత్సరపు పంటనుంచి తమకు కావలిసిన తక్కువ నంబర్ల బ్యారను పొగాకు స్పష్టముగా తక్కువే నని రైతులకు తెలియజేయు కరపత్రములను ఐ. యల్. టి. డి కంపెనీ వారు 1956 సంవత్సరపు నవంబరు నెల ప్రారంభములో పంచిపెట్టి యున్నారు.

అధిక వర్షములచేతనూ, తదితర ప్రతికూలమైన వాతావరణ పరిస్థితుల వల్లనూ, కొన్ని ప్రాంతములలో వర్జీనియా పొగాకు పంట చాలాభాగము బ్యారను క్యూరింగుకు పనికిరాకుండా పోయినది.

క్యూరింగుల నుండి ఎక్కువ శాతములో చాల తక్కువరకపు పొగాకు తయారగు చున్నది. యీ అంతులేని తక్కువరకపు పొగాకును ఐ. యల్. టి. డి. కంపెనీవారికి కాంట్రాదారులు లేకపోవుటచేత, యీ తక్కువరకపు పొగాకును కొనలేకపోవుచున్నారు. యీ కారణంగా కొన్ని డిపోలలో చేళ్లు ఎక్కువగా తిప్పివేయ బడుచున్నవి.

నాణ్యతగలిగి, మంచి రంగు వచ్చు ఆకును మాత్రమే బ్యారనులో క్యూరింగు చేయవలసినదని రైతులకు గట్టి సలహా నివ్వడమైనది.

రైతులకు సహాయము చేయుకొరకు ఐ. యల్. టి. డి. కంపెనీవారు వర్జీనియా ఎండు పొగాకును కొనుగోలు చేయుటకు సంసిద్ధులై యున్నారు. బ్యారను క్యూరింగుకు పనికిరాక, గట్టితనము కలిగిన ఆకును రాక్సుమీద ఎండకట్టవలసినదిగా రైతులకు సలహా నివ్వడమైనది. గుల్లాకులు, మొక్క చివరిభాగమందున్న పిలకాకులు, తెగులు తగిలిన ఆకులను ఎండు పొగాకుగా, తయారుచేయకూడదు (రాక్సులమీద ఎండబెట్టగూడదు.)

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ వీలులలో స్థాపితమైనది)

N.T. 30

భారతి

మార్చి నెల సంచిక

ప్రత్యేకాకర్షణలు!!

కవితలు:

నెఱజాన్న — శ్రీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి

కథలు:

పరాజితులు — 'పల్లపురెడ్డి'
[ఉస్మానియా విశ్వవిద్యాలయంపోటీలో ప్రథమ బహుమతినందిన కథ]

జైలోపహతులు — శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి
[ఆంధ్ర విశ్వవిద్యాలయం పోటీలో ప్రథమ బహుమతినందిన కథ]

ఆకాశదీపం — 'శ్రీ విరించి'

నాటకము:

వచ్చే కాలం — శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి

వ్యాసములు:

హిరణ్మయ పద్మరహస్యము — శ్రీ వాసిరెడ్డి పార్థసారథి
కల్పవృక్షము: కైకేయి — శ్రీమతి నాయని కృష్ణకుమారి
ఛందశ్శాస్త్రము — శ్రీ తటవర్తి సూర్యనారాయణమూర్తి
కుటుంబమూర్తులలో స్పష్టలగ్నము — శ్రీ రాళ్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు

ఇంకా వ్యాసాలు, విమర్శలు అనేకం.

వెల రు 1-0-0

మానేజర్, భారతి, 7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

వచ్చే మార్చిలో పాకిస్తాన్‌లో ఎన్నికలు

కరాచీ, మార్చి 8: 1958 మార్చిలో పాకిస్తాన్‌లో ఎన్నికలు జరుగవచ్చు అని పాక్ ప్రధాని నేడు ప్రకటించారు.

కర్నూలు పడమటి జిల్లా చేతు కలప సామానుల వేలం ప్రకటన

కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకా వెలుగోడు గ్రామము, ఫారెస్టు రేంజాఫీసు ఆవరణములో, సుమారు 80,000 ఘ. అ. చేతు మొద్దులు అనేక సైజులలో, 19-3-57 వ తేదీ మధ్యాహ్నము 1 గంటనుండియున్ను, అవసరమైన యెడల తదుపరి దినములలోను, కర్నూలు పడమటి జిల్లా అటవీ శాఖాధికారిచే, బహిరంగముగా వేలము వేయబడును అని తెలుపడమైనది.

బి. ఆర్. రామభద్రయ్య,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు.
నంద్యాల, 4-3-57

టెండరు నోటీసు

అనకాపల్లి సుగర్ కేన్ రిసర్చి స్టేషనుకు 1957-58 సంవత్సరానికి దిగువ తెలిపిన పశువుల ఆహారం సప్లయి చేయడానికి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. ప్రతి టెండరులోను రు 200 ధరావత్తుసొమ్ము డిపాజిట్టు చేయవలెను.

(1) బియ్యంపొట్టు, (తవుడు):- నెల 1కి 120పౌనులుగల 22 బస్తాలు (కల్లీని)
(2) వేరుశనగ పిట్టు:- నెలకు ఒక్కొక్కటి 160 పౌన్లుగల 8 బస్తాలు (కల్లీ).
(3) ఉలవలు:- నెలకు ఒక్కొక్కటి 210 పౌన్లుగల 8 బస్తాలు (కల్లీ)

కంట్రాక్టు షరతులు సూపరింటెండెంటు వారి ఆఫీసులో పనిదినములలో ఉదయం 6 గం॥ నుండి 11 గం॥ వరకు మధ్యాహ్నం 2 గం॥ 80 ని॥ నుండి 6 గం॥ వరకును చూచుకోవచ్చును. టెండరు ఫారము రు 1-0-0 +0-0-8 S. T. చెల్లించి పొందవచ్చును. టెండర్లు 26-3-57 లోగా చేరవలెను.

ఎమ్. పి. నరసింహారావు
సూపరింటెండెంటు.

బెంగాల్ కెమికల్‌వారి
గోల్డెన్ అమ్లా
కలనూనె

గని వాణ్యత, సువాసన సాటిలేనిది. తమ్మలము గా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటినుండి వాడడం మొదలు పెట్టండి. పెద్ద షాపు లన్నిటిలోను దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్.

మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. ఆర్. ఎల్. గౌండర్ & కంపెని. 59, బందరువీధి, మద్రాసు.

ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్సు. సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం & కుమ్మరివీధి, విజయవాడ-1

కాంగ్రెసు గెల్చితేనే అభ్యున్నతికి అవకాశం

జంటనగరాల ప్రజలకు నాయకుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9: హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఎన్నికలు ఎల్లుండే కనుక వివిధ పక్షాల ప్రచార కోలాహలమూ తారాపథాన్నంటినది. మిగతా అన్ని నియోజక వర్గాలలోనూ కంటే పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు పోటీ చేస్తున్న అసిఫ్ నగరం నియోజక వర్గంలో కాంగ్రెసుప్రచారం జోరుగా జరుగుతోంది.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా ఆసిఫ్‌నగరంలోని గాంధీచౌక్, ధూళిపేటలలో జరిగిన సభలలో ప్రజలకు స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు.

లోక్ సభకూ, శాసనసభకూ ఎక్కువ మంది కాంగ్రెసు అభ్యర్థులను గెలిపిస్తే దేశాభ్యున్నతి కార్యక్రమాలు కట్టుదిట్టముగా, త్వరగా అమలు జరిపే అవకాశాలు ఎక్కువవుతవని సుల్తాన్ బజారు నియోజక వర్గంలో జరిగిన యెన్నికల ప్రచార సభలో రాష్ట్రీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డి వివరించారు. ఈ నియోజకవర్గం నుంచి శ్రీ వాసుదేవ్ నాయక్ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. వి. నరసింగ రావుకూడా ప్రసంగించారు.

ధూళిపేటలో సభ

ధూళిపేటలో జరిగిన సభలో మంత్రి బ్రహ్మానందరెడ్డి ఇట్లా అన్నారు: "ఎన్నికలలో సైగ అవకాశాలు ప్రతిపక్షాలకు కనిపించలేదు కనుకనే ఐక్య సంఘటనలకు ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టులు ఎన్నికలలో గెలవలేక ఇటువంటి ఎత్తులు వేస్తున్నారు. ఎన్నివిధాల చూచినా ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించడమే దేశానికి శ్రేయస్కరం."

చిన్నకొండూరు నియోజకవర్గంలో పి. డి. ఎఫ్. అభ్యర్థిని ఓడించిన శ్రీ కొండా లక్ష్మణ్ కమ్యూనిస్టుల దౌర్జన్యాలను నిరితింగా విమర్శిస్తూ ఈ సభలో ప్రసంగించారు. కమ్యూనిస్టుపార్టీ అనేదానిని- ఏరూపంలో నైనాసరే- బలపరచడమంటూ జరిగితే కూటికి గుడ్డకూ లేక ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు.

యాకుత్‌పురాలో

యాకుత్ పురా నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ షంబుద్దీన్ అహమ్మద్ ఖాన్ లోక్ సభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వివాయకరావు విద్యాలంకార్‌లను గెలిపించవలసినదిగా ప్రజలకు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, మంత్రి జె. వి. నరసింగరావుగారలు ఒక సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అసిఫ్‌నగరం, ముషీరాబాదు, హైకోర్టు నియోజకవర్గాలలో పరిగిన పూరెగింపులలో శ్రీయుతులు వల్లూరి బసవరాజు, గోపాలరావు ఎర్రోళ్లే, కొత్తూరి సీతియ్యగుప్త ప్రభృతులు పాల్గొన్నారు.

సాంజ్ మండీలో

సాంజ్ మండీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెసు చేసిన మంచి పనులను వివరించి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా సంక్షేమశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య విజ్ఞప్తి చేశారు. ఇంకా యిట్లా అన్నారు: "ఎంతసేపటికీ కాంగ్రెసును ఆడిపోసుకోడమే తప్ప ప్రతిపక్షాలకు నిర్దిష్టమైన కార్యక్రమ మేమీ లేదు. ప్రజల స్థితిగతులను బాగు చేసేందుకు అనేక పథకాలను అమలుజరుపుతున్న కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కొందనుడీకొన్న గొర్రెపాలేలు సంగతి తెలుసుగదామీకు. ఈ ఎన్నికలలో స్వతంత్రుల వ్యవహారం సరిగా అట్లాగే వున్నది."

దారిద్ర్య నిర్మూలనకు కాంగ్రెసు అమలు జరుపుతున్న ప్రణాళిక విశిష్టతను మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు వివరించారు.

గోల్కొండలో

జాబిలీ హిల్స్‌నుంచి పోటీచేస్తున్న మంత్రి శ్రీ మెహీనవాజ్‌ను శ్రీమతి సుమిత్రాదేవినీ, లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ గతి రాత్రి గోల్కొండలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రసంగించారు. కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించ వలసిందిగా ప్రజలకు పైన వివరించిన కాంగ్రెసు అభ్యర్థులు విజ్ఞప్తిచేశారు. కాంగ్రెసులో చేరిసంస్థకు ఇతోధికబలం సమకూర్చవలసిందిగా ముస్లిమ్‌లకు రాష్ట్రీయ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలోనూ ఊరేగింపులు జరుగుతున్నవి.

పత్తేర్ ఘట్టి నియోజక వర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగ శ్రీమతి మసూమా బేగమ్ పోటీ చేస్తున్నారు. ఆ ప్రాంతంలోని కాంగ్రెసు కార్యాలయంపై దాడిచేసిన ముగురిని పోలీసులు నిర్భంధంలోకి తీసుకున్నారు.

సికిందరాబాదు శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. వి. గురుమూర్తి, లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్‌లను గెలిపించవలసిందిగా సికిందరాబాదులో జరిగిన అనేక సభలలో ప్రజలకు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, సంజీవయ్య గారలు విజ్ఞప్తి చేశారు.

గుడివాడ స్థానానికి లెక్కింపు 13 తేదీన

జక్కరం మొదలైన కేంద్రాలలో పోలింగు బాగా సాగింది. నూరింట 80 వంతులమంది వోటుచేశారు. ఒక కత వృద్ధురాలుకూడా వోటు చేసింది. ఉండి నియోజకవర్గంలో మొత్తం నూరింట 60 మంది వోటుచేశారు. గుడివాడ లోక్ సభ స్థానానికి వోట్ల లెక్కింపు ఈ నెల 13 వ జరుగుతుంది.

కర్నూలులోస్త్రీలపోలింగ్ కేంద్రంలో ఒక ఓటు

కర్నూలు, మార్చి 7: ఇక్కడి బుధవారపుపేటలో ఏ, కాంపులోని స్త్రీల పోలింగు కేంద్రంలో నిన్న ఒక్క ఓటు మాత్రమే పడినది. ఆ కేంద్రంలో 887 మంది ఓటర్లు ఉన్నారు.

ఆదే ప్రదేశంలో పురుషుల కేంద్రంలో మొత్తం 1256 మంది ఓటర్లల్లో 25 మంది మాత్రమే ఓటుచేశారు.

మొత్తంమీద కర్నూలు పట్టణంలో నూటికి 20 వంతుల ఓట్లుకూడా పోల్ కాలేదు.

గండ్రాయిలో ఓట్ల: పడలేదు

జగ్గయ్యపేట, మార్చి 8: గండ్రాయి పోలింగు కేంద్రంలో నిన్న ఓటుపడలేదు. ఈ కేంద్రానికి రెండున ఓటర్ల సంఖ్య మూడు వేలు. మల్కాపురం, పాపాయిపాలెం గ్రామాలు ఈ కేంద్రం క్రిందనే ఉన్నవి.

అక్కడివారు కాంగ్రెసును బలపరచాలా, స్వతంత్ర అభ్యర్థిని బలపరచాలా అని తమలో తాము తర్కించుకున్నారు. అంగీకారం కుదరలేదు. చీలిక ఏర్పడితే తమకు క్షేమంకాదనే అభిప్రాయంతో వారు ఓటు చేయకుండా ఉండడానికే నిశ్చయించుకున్నారు.

ఆ కేంద్రంనుంచి ఖాళీ బాలట్ పెట్టెలు తిరిగి వెళ్ళినవని తెలుస్తున్నది. (స్వ. వి.)

అభ్యర్థులకు ఓటర్ల హెచ్చరిక

మద్రాసు మార్చి 8: ఓట్లు సంపాదించి, ఎన్నికలలో విజయం పొందినంతలో అభ్యర్థుల పని తీరిపోదని తెలియజేసేందుకు గాను, ఎన్నికైన తరువాత అభ్యర్థులు చేయవలసిన పనులేమిటో తెలియజేసే కొగితాలను నేలంనియోజకవర్గంలోని ఓటర్లు కొంతమంది బాలెట్ పెట్టెలలో వేశారు. నేలంనగరాభివృద్ధికొన్ని సూచనలతో సహా నాలుగు రూపాయలనాణాలు కూడా వేశారు.

కాంగ్రెసు కృషిఫలితం అభివృద్ధి

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

జగ్గయ్యపేట, మార్చి 6: స్వాతంత్ర్యం లభించిన తరువాత దేశంలో నేటివరకు వచ్చిన అభివృద్ధి కాంగ్రెసు నాయకత్వం క్రింద జరిగిన కృషి ఫలితమేనని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గతి సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో చెప్పారు. మొదటి పంచవర్ష ప్రణాళిక క్రింద అమలుపరచిన అభివృద్ధి కార్యక్రమాలను, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను వివరించి పేద ప్రజానీకం అభివృద్ధికి కాంగ్రెసు తానుచేస్తున్న కృషిని సగర్వంగా ప్రజలకు నివేదించుకొన గలదని శ్రీ సత్యనారాయణరాజు అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెసును బలపరచమని ఆయన ప్రజలను అభ్యర్థించారు. బహిరంగసభకు స్థానిక పంచాయతి అధ్యక్షుడు శ్రీ సామినేని విశ్వనాథం అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాయణరాజు ముత్యాలరాజాతో కలసి నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

కమ్యూనిస్టులు జాతీయోద్యమాలలో కాంగ్రెసుకు ప్రతికూలంగా వ్యవహరించారంటూ శ్రీ సత్యనారాయణ రాజు విమర్శించారు. క్రిందటి ఎన్నికలలో కమ్యూనిస్టులకు కొంత బలం చేకూరినది. ఈ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసును గెలిపించి నెహ్రూ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ బుచ్చిరామయ్య శ్రేష్ఠి శ్రీ పాపిరెడ్డికూడా సభలో ప్రసంగించారు. శ్రీ ఎస్. ఎల్. కొంతం ప్రార్థనతో సభ ప్రారంభమైనది. (స్వ. వి.)

కాకినాడ స్థానం! కమ్యూనిస్టు నిరాశ

రాజోలు, మార్చి 7: పోలింగుజరిగే 11 తేదీ దగ్గర కొస్తున్న కొలదీ, కాంగ్రెసు ప్రచారం చాలా తీవ్రమవుతున్నది. కడలి, రాజోలు, చింతలపల్లి లక్కవరం, గుడిమెళ్లంక, గ్రామాలలో శ్రీ కళా వెంకట్రావు, శ్రీ బి. యస్. మూర్తి సభలు జరుపుతున్నారు. రాజోలు న్యాయవాదుల సంఘం ప్రజాపార్టీ కార్యకర్తలు, తాలూకాలోని అనేక పంచాయతీల అధ్యక్షులు నైద్య ప్రముఖులు, ఇదివరలో స్వతంత్రుడుగా పోటీచేసిన శ్రీ అల్లూరి పెద మూర్య నారాయణరాజు ప్రభృతి ప్రముఖులు, అందరు యీసారి కాంగ్రెసు ప్రచారాన్ని తీవ్రంగా సాగిస్తున్నారు. నిమ్నజాతి సమాజ-కమ్యూనిస్టు పాత్రునత్వని హరిజన ప్రముఖుల సహకారం కూడా లభిస్తోంది. ఈధోరణి చూస్తే ఇంచుమించు కాకినాడ స్థానాన్ని కమ్యూనిస్టులు వదలుకున్నట్లేనని తోస్తున్నది. (స్వ. వి.)

ఎన్నికల సభకు నేతాజీ అధ్యక్షత

మద్రాసు స్వతంత్ర అభ్యర్థి పన్నుగడ

మద్రాసు, మార్చి 8: ఇక్కడ మైలాపూర్ లో నిన్నరాత్రి జరిగిన ఒక ఎన్నికల ప్రచారసభకు "అధ్యక్షత" వహించే నేతాజీసుభాష్‌చంద్రబోస్‌ను చూడడానికి ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చారు.

మద్రాసు శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఎ. కె. యం. విచ్చాయ్ తాను జరిపే ఎన్నికల సభకు నేతాజీ అధ్యక్షత వహిస్తారని ప్రచారం చేశారు. ఈ ఎన్నికల సభకు తన "గురువు" అధ్యక్షత వహిస్తారని కొగితాలు అంటించడం, దూరశ్రవణ యంత్రాలద్వారా ప్రచారం చేయడం జరిగింది. నేతాజీ నిజంగానే వస్తున్నాడనుకొన్నారు కాబోలు, అశేష మంది ప్రజానీకం వచ్చారు. నేతాజీ ఎప్పుడు వస్తాడా అని ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఇలా కొంతసేపు అయ్యాక, అవాంతర పరిస్థితులవల్ల నేతాజీ రాలేకపోయారనీ, తాము సందేశాన్ని 'రికార్డు' చేసి పంపించారనీ శ్రీ విచ్చాయ్ తెలిపారు. ఒక పెద్ద నేతాజీ విగ్రహానికి దండవేసి, దానిని అధ్యక్ష స్థానంలో పెట్టాడాయన. అనంతరం ఎప్పుడో నేతాజీ ఉపన్యాస మిచ్చినప్పుడు చేసిన రికార్డు పెట్టారు. నేతాజీకి శ్రీ విచ్చాయ్ ఇదివరలో సహాదరుడుగా ఉన్నారు.

తానింకా నేతాజీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాననీ, ఆయన త్వరలోనే భారతదేశం రాగలరనీ కూడా అన్నారు. ప్రజలకు విసుగెత్తిందో, నవ్వు వచ్చిందో తెలియదు కాని, "నేతాజీకి జై" అనే నినాదాలతో తిరుగుముఖం పట్టారు.

సికిందరాబాదులో పి. ఎస్. పి. ప్రచారం

హైదరాబాదు, మార్చి 9: సికిందరాబాదు లోక్‌సభ నియోజకవర్గం ప్రజా సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. బి. గిరిని గెలిపించవలసిందిగా పలు సభలలో శ్రీ జి. సి. కొండయ్య విజ్ఞప్తి చేశారు. బలమైన ప్రతిపక్షాన్ని రూపొందించడం అవసరమని వివరించారు.

కాశ్మీర్ అభివృద్ధే మాకు కావలసింది

ఇతర విషయాలు పట్టవని కాశ్మీర్ మంత్రి ప్రకటన

జలంధర్, మార్చి 8: 'కాశ్మీర్‌ను గూర్చి పాకిస్తాన్‌లో ఏమనుకుంటున్నారు, వారి మిత్రులు ఏమంటున్నారు, మాకు పట్టడం లేదు. పట్టదు. మాకు కావలసిందల్లా, శాంతి, అభివృద్ధి. అదే మా శాపత్రయం" అంటూ కాశ్మీర్ అభివృద్ధి మంత్రి శ్రీ శాంలాల్ సర్రాఫ్ నేడు ఇక్కడ తెలియజేశారు.

కాశ్మీర్ జాతీయమహాసభ తాలూకు 38 మంది అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికలలో నెగడాన్ని గురించి మాట్లాడుతూ, శాసనసభలో తమ పార్టీకి అధిక బలంతప్పదని, అట్లాగే, భారతదేశంలో భాగంగా కాశ్మీర్ అభివృద్ధి గూడా తప్పదని ఆయన చెప్పారు.

నెహ్రూ నియోజక వర్గంలో పోలింగ్ సమాప్తి

అలహాబాద్, మార్చి 10: లోక్‌సభకు శ్రీ నెహ్రూ పోటీ చేస్తున్న ఫూల్ పూర్ ద్విసభ్యనియోజకవర్గంలో నిన్న పోలింగ్ పూర్తి అయింది. ఓట్ల లెక్కింపు ఇవాళ ప్రారంభమయింది. ఈ నియోజకవర్గంలో 7,09,277ఓటర్లు ఉన్నారు. వీరిలో నూటికి పదహైదుమంది ఏభైమందివరకూ ఓటు చేసినట్లు అంచనా చేశారు.

శ్రీ నెహ్రూకు ఒక జనసంఘ అభ్యర్థి, ఒక స్వతంత్రుడు ప్రత్యర్థులుగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానానికి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న శ్రీ మసూరియాదన్‌తో ఒక ప్రజాసోషలిస్టు, ఒక జనసంఘ, ఒక స్వతంత్రుడు పోటీ చేస్తున్నారు.

బెంగాల్ మంత్రి గెలుపు

కలకత్తా, మార్చి 9: పశ్చిమబెంగాలు ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు రాష్ట్ర శాసనసభకు ఖనకూల్ ద్విసభ్య నియోజకవర్గంనుంచి ఎన్నిక అయినారు. రీజర్వుస్థానం గూడా కాంగ్రెస్‌కే లభ్యం అయింది.

నాలుగుస్థానాలు కాంగ్రెసుకే

పశ్చిమ బెంగాలులో ప్రకటించిన నాల్గు స్థానాలలోను కాంగ్రెస్సే గెలిచింది. ఖనకూల్ నియోజకవర్గంలో రెండుస్థానాలూ గాక, కాశీపుర్ నియోజకవర్గంలో రెండు స్థానాలూ గూడా కాంగ్రెస్‌పరమే అయినాయి.

కేరళలో గోపాలన్ ఎన్నిక ఖాయం

కేరళలో కాలికట్లోడ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న శ్రీ ఏ. కె. గోపాలన్ విజయం ఖాయమని కొచిన్ కమ్యూనిస్టువర్గాలు యివాళ ప్రకటించాయి. వీరు తెలియజేసిన సమాచారం ప్రకారం శ్రీ గోపాలన్‌కు 1,27,995 ఓట్లు రాగా వీరితో పోటీ చేసిన స్వతంత్రఅభ్యర్థి డాక్టర్ అచ్యుతమేనన్ 1,22,879 పోలైనాయని తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గంలోని 2 కేంద్రాలు, పోస్టుద్వారా వచ్చేఓట్లు మినహాయిస్తే అగతా అన్ని పోలింగ్ కేంద్రాల్లోను ఓట్లలెక్కింపు పూర్తి అయింది.

ఈ రెండు పోలింగ్ కేంద్రాల్లోని ఓట్లపెట్టెలకు సీళ్లు సక్రమంగా లేవని శ్రీ గోపాలన్ ఏజంట్లు అభ్యంతరం తెలిపారు.

ఈ అంశాన్ని ఎన్నికల సంఘానికి నివేదించామని, అక్కడినుంచి సమాధానం వచ్చేవరకు ఫలితాన్ని ప్రకటించటం జరగదనీ జిల్లాకలెక్టర్, రిటర్నింగ్ అధికారి అయిన శ్రీ చంద్రభానుచెప్పారు.

మైసూరులో హనుమంతయ్య గెలుపు

రామనగరం నియోజకవర్గం నుండి మైసూరు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య శాసన సభకు ఎన్నికయ్యారు. ప్రత్యర్థిగా ఉన్న స్వతంత్రునికన్నా ఈయనకు సుమారు పదివేల ఓట్లు అధికంగా వచ్చాయి.

గోకక్ ఒకటి, రెండు నియోజకవర్గాలనుండి కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ సంగప్ప అప్పయ్య, శ్రీ ఎ. ఆర్. పందగని ఎన్నికైనారు.

ఇద్దరు స్వతంత్రుల ఎన్నిక

మైసూరులోని, పాదల్గా, నిపాని నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థులు శ్రీ బాలాజీ గోవింద, శ్రీ నాయక్ బల్వంతదత్తో బాలు మైసూరు శాసనసభకు గెలుపొందారు. వీరితో పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయారు.

కర్షక కార్మిక సమితికి విజయం

బెల్గాం రెండవ నియోజకవర్గంలో కర్షక కార్మిక సమితి అభ్యర్థి శ్రీసమాజి నాగేంద్ర ఓ మన మైసూర్ శాసన సభకు ఎన్నికయ్యారు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి పరాజయం పొందారు.

మద్రాసులో కాంగ్రెసు విజయాలు

మంగుళూరు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యం. జి. శేంకర్ గెలుపొందారు. అవసానినుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మురకప్ప గౌండర్ కూడా విజయం పొందారు.

కృష్ణగిరి

కృష్ణగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ సి. ఆర్. నరసింహన్ 367 ఓట్ల తేడాతో లోక్ సభకు ఎన్నికయినారు. మొత్తం ఓట్లు: 4,47,374; పోలైన ఓట్లు: 1,44,184. శ్రీ సి. ఆర్. నరసింహన్ (కాం) 57,683 శ్రీ జి. డి. నాయుడు (స్వ) 57,316 శ్రీ ఆర్. జగన్నాథన్ (డి. ఎం. కె.) 18,578. శ్రీ ఆర్. ముత్తులింగం (స్వ) 15,607 చెల్లని ఓట్లు 58.

నీలగిరి

నీలగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి. సంజప్ప 65,634 ఓట్ల తేడాతో లోక్ సభకు గెలుపొందారు. మొత్తం ఓట్లు: 4,02,109 పోలైనవి 2,06,869.

శ్రీ సి. సంజప్ప: (కాం) 1,22,388 శ్రీ పి. ఎస్. భారతి (స్వ) 56,754, శ్రీ పి. ఎస్. మారియప్ప (స్వ) 27,727, చెల్లనివి 87.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు విజయాలు

భోపాల్, మార్చి 8: ఇవ్వాళ మధ్యప్రదేశ్ శాసనసభకు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు 10 లోనూ 8 కాంగ్రెస్‌కు వచ్చాయి. తక్కిన రెండు స్థానాలలో ఒకటి హిందూమహాసభకు వెళ్ళింది. ఇంకోస్థానం స్వతంత్రుడు గెలిచాడు.

శ్రీ ఎస్. డి. గెడం విజయం

నాగపూరు జిల్లా ఇక్‌టోవ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీఎస్. సి. గెడం గెలిచారు.

మధ్యప్రదేశ్ లోక్ సభ ఎన్నికలలో తొలి ఫలితం యివాళ తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మానక్‌లాల్ మద్ సార్ నియోజక వర్గంలో జనసంఘం అభ్యర్థి శ్రీ ఉమాశంకర్‌ను 20 వేల ఓట్ల తేడాతో ఓడించి లోక్ సభకు నెగ్గారు.

ఉత్తర ప్రదేశ్‌లో సోషలిస్టుపార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ అవస్థి విజయం ఖాయమని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో సాంచి నియోజకవర్గంలో శ్రీ ఖుమాన్‌సింగ్, చిద్వారా నియోజకవర్గంలో శ్రీ మనోహర్ సింగ్ మెహతా, ఎన్నిక అయినారు. ఈ ఇద్దరు కాంగ్రెస్‌వారు, ధార్ నియోజకవర్గంలో హిందూ మహాసభ అభ్యర్థి శ్రీ వసంతరావు ప్రధాన్ నెగ్గారు.

నలుగురిని ఓడించి శాసన సభ్యుడైన 'చప్రాసి'

బొంబాయి, మార్చి 8: ఇక్కడి ఒక వస్త్రమిల్లులో పనిచేసే ఒక 'చప్రాసి' (బంట్రోతు) కాంగ్రెస్ సభ్యుడనీ, మరి ముగ్గురు స్వతంత్రులను ఓడించి, బొంబాయి శాసనసభకు విజయం సాధించాడు. తనపేరు లాలూసింగ్ కిశోర్ సింగ్ రహీవార్.

ఉత్తర గుజరాత్‌లోని బరూచ్ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థిగ అభ్యర్థిపత్రం దాఖలుచేశాడు. తరువాత ఈతనిని మహాగుజరాత్ పరిషత్ సమర్థించింది. చప్రాసిగా రహీవాన్ బేసిక్ జీతం నెలకు 28 రూపాయలు. ఎన్నికల ప్రచారం కోసమని ఒక నెలరోజులు శెలవు తీసుకొని, పని చేశాడు. ఈ నియోజకవర్గం ఫలితాన్ని నిన్న ప్రకటించారు.

ఈ నియోజక వర్గంలో పోలయిన 29,198 ఓట్లలోను, ఈతనికి 12,268 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 10,906 ఓట్లు వచ్చాయి.

దోహాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జాల్జీభాయ్ కోయాభాయ్ దిన్‌దాద్ లోక్ సభకు నెగ్గారు. మొత్తం ఓట్లు: 8,57,246 పోలైనవి: 1,70,147.

శ్రీ జాల్జీభాయ్ కోయాభాయ్ దిన్‌దాద్ (కాం) 1,04,556, శ్రీ బారియాహీ రాభాయ్ కువర్ భాయ్ (స్వ) 65,592.

బొంబాయిలో బుల్సార్ రిజర్వుడు నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ నానూభాయ్ నీచాభాయ్ పటేల్ 40 వేల ఓట్ల తేడాతో పి. యస్. పి. ప్రత్యర్థిని ఓడించి లోక్ సభకు ఎన్నిక అయినారు.

బొంబాయిలో ప్రపథమంగా ప్రకటించిన స్థానాన్ని కర్షక కార్మిక సంఘం గెల్చుకున్నది.

బొంబాయి విద్యామంత్రి ఓటమి

బొంబాయి విద్యామంత్రి శ్రీమతి ఇందుమతి చమన్‌లాల్‌ను ఎల్లిస్ బ్రిడ్జి నియోజక వర్గంలో మహాగుజరాత్ జనతా పరిషత్తు అభ్యర్థి డా॥ గణపతి రాం పటేల్ 11 వేల ఓట్ల తేడాతో ఓడించారు. అహ్మదాబాదు జిల్లాలో జమాల్‌పూర్ నియోజక వర్గంలో గూడా మహాగుజరాత్ జనతా పరిషత్తు అభ్యర్థి గెలిచాడు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయినాడు.

సంయుక్తమహారాష్ట్ర అభ్యర్థుల విజయం

దక్షిణ సతారాలోని విత్తా ద్విసభ్య నియోజక వర్గంలో సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు బలపరుస్తున్న ఇద్దరు అభ్యర్థులు గెలిచారు.

షోలాపూరు జిల్లా మాధాద్వి సభ్య నియోజకవర్గంనుంచి బొంబాయి శాసన సభకు కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ ఎస్. బి. జగ్‌తాప్, శ్రీ జి. ఎల్. పోవవాణేలు ఎన్నికయినారు. మోల్‌మల్ నియోజకవర్గంలో గూడా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. జె. కౌరు విజయాన్ని సాధించారు. ఈ నియోజకవర్గం విదర్భలో వుంది.

బొంబాయి రాష్ట్రంలో గిర్నార్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీమతి జయబేన్‌షా గెలుపొందినట్లు రాజ్‌కోటనుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. శ్రీమతి షాకు పి. యస్. పి. ప్రత్యర్థి కంటె 78 వేల పైచిలుకు ఓట్లు అధికంగా వచ్చాయని నమ్మకంగా తెలుస్తున్నది. అయితే ఈ వార్తను అధికారులు ధృవపరచవలసి ఉన్నది.

ఆంధ్రలో కాంగ్రెసు గెలుపు తథ్యం

అల్లూరి సత్యనారాయణ రాజు విశ్వాసం

విజయవాడ, మార్చి 7: "క్రిందటి శాసన సభ ఎన్నికలలో కమ్యూనిస్టులను బలపరచిన వారిలో నిశ్చయంగా మార్పు వచ్చినది. వారు కూడా ఈవాడు కాంగ్రెసునే బలపరచుతున్నారు.

ఆంధ్రలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికలలోను శాసన సభ ఉపఎన్నికలలోను కాంగ్రెసు గెలుపొందడం తథ్యం" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఈ రోజున ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా ప్రకటించారు: "ఆంధ్ర ప్రాంతం వెనుక పడినది. కాంగ్రెసు పాలనలో తమ ప్రాంతం అభివృద్ధి చెందగలదనే నమ్మిక ప్రజలలో ఏర్పడినది. కాంగ్రెసు కార్యకర్తల కృషి ఫలితంగా కాంగ్రెసు సందేశం ప్ర

నేడు 57 శాసనసభ నియోజక వర్గాలలో పోలింగు

భద్రాచలంలో శాసనసభకు ఉప ఎన్నిక

హైదరాబాదు, మార్చి 11: నేడు-మార్చి 10-వ తేదీ—ఆంధ్రప్రదేశ్‌లో పోలింగు జరుగుతుంది. ఈ రోజున రాష్ట్రంలో 28 లోక్‌సభ నియోజకవర్గాలలో మొత్తం 56 శాసనసభా నియోజకవర్గాలలో పోలింగు జరుగుతుంది. తెలంగాణప్రాంతంలోని 24 శాసనసభా నియోజకవర్గాలలో రెండు-జ్యాకలీ సీట్లు, దేవరకొండ-ద్విసభ్య నియోజకవర్గాలు.

మొత్తం 35 లోక్‌సభ నియోజకవర్గాలలో ఏడు నియోజకవర్గాలలో పోలింగు ఇదివరకే జరుగనైనది.

ఆంధ్రలో రాష్ట్రశాసనసభకు భద్రాచలం నియోజకవర్గం రిజర్వ్‌డ్ స్థానానికి ఉపఎన్నికకూడా ఈనాడు జరుగుతుంది.

ఈరోజున పోలింగుజరిగే నియోజకవర్గాలు యివి:

శ్రీకాకుళం-ఇచ్ఛాపురం.

పార్వతీపురం (2) - బలిజపేట, పాలకొండ, చీపురుపల్లి.

విశాఖపట్టణం-భీమునిపట్టణం.

గోలుకొండ (2) చోడవరం, ఎలమంచిలి, భద్రాచలం.

కాకినాడ (2)-రాజోలు.

ఏలూరు-కొవ్వూరు, తాడేపల్లిగూడెం.

గుడివాడ-గుడివాడ.

విజయవాడ - విజయవాడ దక్షిణం, విజయవాడ ఉత్తరం.

తెనాలి-తెనాలి.

గుంటూరు - గుంటూరు ఒకటి, గుంటూరు రెండు.

ఒంగోలు-నరసారావుపేట, అద్దంకి, ఒంగోలు.

మార్కాపురం-మార్కాపురం.

నెల్లూరు (2)-కొండపి, ఆత్మకూరు, గూడూరు.

చిత్తూరు (2)-తవణంపల్లి, పుంగనూరు.

రాజంపేట - వాయల్పాడు, రాజంపేట.

అనంతపురం - అనంతపురం, ఉరవకొండ.

హిందూపురం-పెనుకొండ.

ఆదవాని-ఆదవాని.

కర్నూలు-నందికొట్కూరు.

తెలంగాణ:

మహబూబ్‌నగర్ (2)-కొడంగల్.

హైదరాబాదు - సుల్తాన్ బజార్, సికింద్రాబాద్, అసఫ్‌నగర్, హైదరాబాదు, మలక్‌పేట, యాకుత్‌పురా, పత్తేర్ [illegible] పేట (రు-ముషీరాబాదు, సికింద్రాబాద్ కంటోన్మెంటు, [illegible] ఖేడ్, ఆందోల (వికారాబాదు-నిజామాబాదు. [illegible]-మధిర.

[illegible] (2)-సేవరకొండ.

కరీంనగర్ (2)-మైదారం, కరీంనగర్.

వరంగల్లు - డోర్నకల్, వరంగల్, పర్కలగుర్తి.

కులతత్వాలు రేకెత్తిస్తున్నారు

గుంటూరులో కమ్యూనిస్టులకు చేతనైన విద్య

గుంటూరు, మార్చి 9: విజయావకాశాలు ఎంతమాత్రం లేవని తెలుసుకున్న కమ్యూనిస్టులు చివరకు కులతత్వాలు రేకెత్తించడంలో పరిజ్ఞాన్ని ఉపయోగించుకుంటున్నారు. కాంగ్రెసు అభ్యర్థికి చెందిన కులానికి వ్యతిరేకులైన కులాల వారినందరినీ కలుసుకోవడం, దుష్ప్రచారం సాగించడం పనిగా పెట్టుకున్నారు. అంతేగాదు. ఎవరో ఒక అనామక కమ్యూనిస్టుకు గాంధీటోపీ కాంగ్రెసుటోపీ తగిలించడం, హరిచేత యీ ప్రచారం చేయించడం ప్రారంభించారు. దీనినిబట్టి వారు ఆశించేదేమంటే కాంగ్రెసు వారే నిజంగా శ్రీ రఘురామయ్యను వ్యతిరేకిస్తున్నారని తలిమాకులాలవారంతా భావించేటట్లు చెయ్యడమే. కాంగ్రెసు గురించి, శ్రీ రఘురామయ్యపైన, దూషణలు వెదజల్లిస్తూ కరపత్రాలు పంచిపెట్టిస్తున్నారు. కొన్ని కొన్ని రుసాలకు అందులో విజ్ఞప్తిచేయడం మొదలెట్టారు.

పైగా ఇదివరలో కమ్యూనిస్టులకు అనుకూలంగా వుండిన హరిజన వాడలన్నీ యీసారి కాంగ్రెసుకు సుముఖంగా మారిపోయాయి. గతఎన్నికలలో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పార్లమెంటులో యీ జిల్లాకు చెందిన ఏ ఒక్కముఖ్య సమస్యపై కూడా శ్రద్ధతీసుకోనందువలన వారిలో అసంతృప్తి అభిప్రాయ పడుతున్నారు.

శ్రీయుతులు పున్నయ్య శాస్త్రి, బాలయ్య, సవరం నాగేశ్వరరావు, యస్. వి. యల్. నరసింహారావు, మద్దిశుదర్శనం, ప్రభృతులు ఇంటింటికీ జల్లి వోటర్ల నుత్సాహపరచి తీవ్ర కృషి చేస్తున్నారు.

తాడేపల్లిగూడెంలో కాంగ్రెసుకు అవకాశం

తాడేపల్లిగూడెం, మార్చి: 9: ఏలూరు లోక్‌సభ నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం శాసనసభ నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థిని శ్రీ మతి మాదే వేదకుమారికి మెజారిటీ తప్పక లభిస్తుందని తెలుస్తున్నది. ఈనియోజకవర్గంలో మార్చి 11 న పోలింగు జరుగుతున్నది.

కాంగ్రెసు అభ్యర్థినితో కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి నిరమాచ దేవి విమలాదేవి పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు తరఫున శాసనసభ్యుడు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ సెలగల దాని రెడ్డి, శ్రీ అల్లం మాణిక్యాలరావు ప్రభృతులు తీవ్రంగా ప్రచారం సాగిస్తున్నారు. (స్వ. వి.)

ధర్మసాగరంలో కాంగ్రెసు గెలుపు తథ్యం

వరంగల్లు, మార్చి 9: ధర్మసాగరం నియోజకవర్గంలో కాంగ్రెసుకు పెద్ద మెజారిటీ తప్పక లభిస్తుందని తెలుస్తున్నది. ఈనియోజకవర్గం గ్రామాల ప్రజలు మహోత్సాహంతో కాంగ్రెసు నాయకుల సందేశాలవింటూ, కాంగ్రెసును బలపరచగలమని చెబుతున్నారు. ఈనియోజకవర్గంలో కాంగ్రెసు ప్రచారం పెద్ద ఎత్తున సాగుతున్నది. పోలింగు మార్చి 11 న జరుగనున్నది.

వరంగల్లు లోక్‌సభ నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సాదత్ అలీఖాన్‌కు వరంగల్లు పట్టణ నియోజకవర్గంలో (పోలింగు మార్చి 11 న) మెజారిటీ లభించగలదని తెలుస్తున్నది.

శాసనసభ ఎన్నికలో మాత్రం పోటీ తీవ్రంగా ఉండవచ్చు. (స్వ. వి.)

ఫిరంగిపురంలో పోలింగు

సత్తెనపల్లి, మార్చి 8: గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంలో చేరిన ఫిరంగిపురంలో శాసనసభ నియోజకవర్గంలో నిన్న పోలింగు ప్రశాంతంగా జరిగింది. 70 వేల మంది వోటర్లు గల యీ ప్రాంతంలో దాదాపు సగానికి పైగానే పోలయినట్లు భావిస్తున్నారు. కమ్యూనిస్టు స్థావరాలయిన ఫిరంగిపురం, యడ్లపాడు, సాతులూరు, మేడికొండూరు, పెదమక్కెన ఈసారి కాంగ్రెసుకు అనుకూలమైనాయి. మొత్తం పోలయిన 40 వేలలో దాదాపు 30 వేలు కాంగ్రెసుకు రావచ్చు.

గోలుకొండ

కొండకర్ల శాసనసభ నియోజకవర్గంలో నూరింట 80 వంతులు పోలైనాయి నరసింగపల్లి, మెలుపాక, కొండకర్ల, తిమ్మరాజుపేట, హరిపాలెంలలో కాంగ్రెసు అభ్యర్థులకే అత్యధిక సంఖ్యాక ఓట్లు పడ్డాయి. కొన్ని కేంద్రాలలో స్వతంత్రులకు, ప్రజాపార్టీకి ప్రతినిధులే లేరు. 11 తేయలమంచిలి నియోజకవర్గంలో పోలింగు జరుగుతుంది.

కాంగ్రెసు సంస్థే ఉపకారి

ప్రకాశం విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 10: "ప్రజలకు ఏదయినా ఉపకారం చేయగలిగిన సంస్థ కాంగ్రెసు ఒక్కటే. కనుక ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించడం అవసరం" అని అసిఫ్‌నగర నియోజకవర్గంలోని సీతారాంబాగ్‌లో శుక్రవారం జరిగిన సభలో శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు అన్నారు. అసిఫ్‌నగరం నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శాసనసభకు శ్రీ వల్లూరి బసవరాజు పోటీ చేస్తున్నారు.

దేశమంతటా కాంగ్రెసుకు కలుగుతున్న అఖండ విజయాలే కాంగ్రెసు సంస్థ అపూర్వ కీర్తిప్రతిష్ఠలకు ప్రబల నిదర్శనమని మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేయడం నిరర్థకమని వివరించారు.

స్వరాజ్య సమరంలో కాంగ్రెసు చేసిన త్యాగాలను మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు వివరించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిన అవసరాన్ని శ్రీ వరసింగప్రసాద్ జైస్వాల్ తదితరులు వివరించారు.

ముషీరాబాదు నియోజకవర్గంనుంచి శాసన సభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తూరి సీతయ్యగుప్తను బలపరుస్తూ నిన్న పెద్ద ఊరేగింపు జరిగింది.

శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సీతయ్యగుప్తనూ, లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అహమ్మద్ మొహీద్దీన్‌నూ గెలిపించవలసిందిగా శ్రీ అనంతరెడ్డి అధ్యక్షతన చిక్కడపల్లిలో జరిగిన సభలో శ్రీయుతులు జి. లక్ష్మీనారాయణ, జి. వెంకటస్వామి ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

హైకోర్టు, పత్తేర్‌ఘట్టి, యాకుత్‌పురా నియోజకవర్గాలనుంచి కాంగ్రెసు అభ్యర్థులుగా శాసనసభకు పోటీచేస్తున్న శ్రీ గోపాలరావు ఎర్రోజేలు, శ్రీమతి మహమ్మదా బేగం, షాబుద్దీన్‌ఖాన్ గారలను గెలిపించవలసిందిగా ఆ నియోజకవర్గాలలో జరిగిన సభలలో శ్రీయుతులు సంజీవయ్య, కిషన్‌లాల్, జె. వి. నరసింగరావు, గోపాలరెడ్డి ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 11 వ తేదీన హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాలలో జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ నగర ఎన్నికలప్రచార సంఘంఅధ్యక్షులు పండిత నరేంద్రదేవ్ ఒక ప్రకటన చేశారు. ప్రశాంతంగా ఎన్నికలప్రచారం జరిపినందుకు కాంగ్రెసు కార్యకర్తలను ప్రకటనలో ప్రశంసించారు.

కాళేశ్వరరావు విజ్ఞప్తి

(1 వేజీ తరువాయి)

దాన్యనిముక్తికి భారతదేశం విశ్వరాజ్య సమితిలో చేసిన కృషిని వివరించారు.

భారతదేశంలో జరుగుతున్న ఎన్నికల ఫలితాలకొరకు నిరీక్షించి ఉన్నవని చెప్పారు. పండిత నెహ్రూ నాయకత్వాన్ని ప్రజలు బలపరచడం మీద దేశం ప్రతిష్ఠ ప్రాముఖ్యము ఆధారపడి ఉన్నవనిఆయన వివరించారు.

రైల్వే లెవెల్ క్రాసింగుపద్ద గోడ్డు వంతెన నిర్మించడానికి మురుగుపారుదల పథకం అమలుపరచడానికి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచి గుంటూరులో ఏర్పాటు చేయడానికి తన యావచ్ఛక్తితో కృషి చేయగలనని శ్రీ రఘురామయ్య గుంటూరు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.

శ్రీ కొండా నారపరెడ్డి మాట్లాడుతూ, ఎలాగో గెలవలేమని తెలుసుకున్న కమ్యూనిస్టులు చివరకు కులతత్వాలు,వ్యక్తి దూషణలకు దిగుతున్నారని చెప్పారు. ఒంగోలులో ఇట్టిది జరుగుతోందన్నారు.

శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావు, శ్రీ కొమ్మాలపాటి రెడ్డి వెంకటరెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు.

పురవీధులలో 200 జతల ఎడ్లుకట్టిన రథాన్ని జాతీయ పతాకాలతో సుందరంగా అలకరించి వూరేగింపుగా కొంటి పాడువరకు తీసుకెళ్లారు.

ఊరేగింపులో 10 వేలమంది ప్రజలు పాల్గొన్నారు. అసంఖ్యాకంగావున్న కార్లు సైకిళ్లు, వూరేగింపుకు శోభ కలిగించాయి.

శ్రీ అమృతరావు హెచ్చరిక

గుంటూరు, సత్తెనపల్లి నియోజక వర్గములో యింతవరకు జరిగిన ఫలితాల ప్రచారం కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ కొత్తి రఘురామయ్య గారికి అఖండ విజయం తథ్యమని గమనించిన కమ్యూనిస్టులు దారిడొంక తెలియక కనీసం గుంటూరు ఒకటి రెండు నియోజక వర్గాలలోనైనా తమబలమును కేంద్రీకరించాలనే యుద్దేశ్యముతో కులతత్వమును రెచ్చగొడుతున్నారు.

కమ్యూనిస్టులు ఓటర్లను కులతత్వములోనికి దింపి యింతవరకు జరిగిన అపజయమును ఎదుర్కొనుటకు గుంటూరు ఒకటి రెండు నియోజక వర్గములలో తమ బలమును కేంద్రీకరించుటకు అన్నిరకములైన దుష్ప్రచారములను చేయుచున్నారు.

కమ్యూనిస్టుపార్టీ తరఫున పార్టీ అభ్యర్థిని పెట్టుకునే స్థితి లేకపోగా స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తున్నామంటూ పార్టీ సిద్ధాంతాలను అమ్ముకొని వారు అమ్ముకుపోయి ఓటర్లను సహితము అమ్ముటకు సంసిద్ధులయిన యీ కమ్యూనిస్టులు రేపు దేశాన్నికూడా పరదేశస్తులకు అమ్ముటకు వెనుదియరు. భారతదేశములో కులకత్వాలు మాసిపోవాలని ఒక ప్రక్క నెబుతూ ఈ ఎన్నికల్లో ప్రధానంగా కులతత్వాన్ని రెచ్చగొట్టి విజయం సాధించుటకు ప్రయత్నించటం వెర్రితనం.

ఈ దేశజరుగు పోలింగు మనకు అగ్నిపరీక్ష. వర్గభేదాలను పాటించ రాదని శాసించిన కాంగ్రెసు పంథను కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రఘురామయ్యగారిని గెలిపించి, కులతత్వాలను రెచ్చగొట్టే యీ కమ్యూనిస్టులకు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాదు. కమ్యూనిస్టు దుష్ప్రచారానికి మోసపోవద్దని హెచ్చరిస్తున్నాను.

కోయంబత్తూరు కాంగ్రెసు అభ్యర్థుల విజయం

కోయంబత్తూరు జిల్లా మెట్టుపాలయం, కంగాయం నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీమతి రఘుపతిదేవి, శ్రీ కె. పి. పళనిస్వామి గౌండర్ ఎన్నికైనారు. మెట్టుపాలయం కాంగ్రెస్ అభ్యర్థికి స్వతంత్ర అభ్యర్థికంటె 1800 వోట్లు ఎక్కువ వచ్చినవి. కంగాయంలో కాంగ్రెస్ అభ్యర్థికి ద్రావిడ మున్నేట్రకజగం అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థులకంటె ఏడు వేలు ఎనిమిది వేలు వోట్లు అధికంగా వచ్చినవి.

రాజస్థాన్ మహిళ గెలుపు

5 గురి ధరావతులుగల్లంతు

జైపూర్, మార్చి 9: రాజస్థాన్‌లో కిషన్‌పూర్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీమతి చంద్రకళ, అయిదుగురు ప్రత్యర్థులను ఓడించి, వారి ధరావతులను గల్లంతు చేశారు.

అయితే జనకటి అజ్మీర్ అంతరంగిక శాఖామంత్రి శ్రీ బాల్ కృష్ణకాల్, అజ్మీర్‌నగర (తూర్పు) నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు.

కాంగ్రెసుకు చెప్పుకోతగ్గ మరో అపజయం జైసల్మీర్‌లో సంభవించింది జైసల్మీర్ మహారాజు పితృదేవుడయిన శ్రీ కుశాల్‌సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థిని 14 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

పంజాబ్‌లో కాంగ్రెస్ బలాధిక్యతకు యింకా 2

బొంబాయిలో హీరే గెలుపు: విద్యామంత్రి ఓటమి

మద్రాసు, మార్చి 9: పంజాబ్‌లో కాంగ్రెస్ పూర్తిబలాధిక్యతను సంపాదించి ప్రభుత్వాన్ని స్థాపించటానికి యింకా రెండేరెండు స్థానాలుమాత్రం సాధించవలసి ఉన్నది.

ఇవాళ ప్రకటించిన మొత్తం 160 స్థానాలలో: కాంగ్రెస్ 95, పి. యస్. పి. 13, కమ్యూనిస్టులు 10, జనసంఘం 5, ఇతర పార్టీలు 14, స్వతంత్రులు 23 సంపాదించారు.

ఇవాళ్టివరకు 1059 ఫలితాలు తెలియగా వివిధపార్టీల బలాబలాలు యిలా వున్నాయి: కాంగ్రెస్ 741, పి. యస్. పి. 78, కమ్యూనిస్టు పార్టీ 44, జనసంఘం 22, కర్షక కార్మికపక్షం 16, గణతంత్ర పరిషత్ 16, సోషలిస్టులు 12, పోటీ కాంగ్రెస్ (మద్రాసు) 8, ద్రవిడ మున్నేట్ర కజగం 5, ఝార్ఖండ్ పార్టీ (ఒరిస్సా) 4, హిందూ మహాసభ 4, రామరాజ్య పరిషత్ 4, షెడ్యూల్డు కులాల సమాఖ్య 3, ఫార్వర్డుబ్లాక్ 2, గూర్ఖా జాతీయ పరిషత్ 2, పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఆంధ్ర) 1, ప్రజా పార్టీ (ఆంధ్ర) 1, జనతాపార్టీ (బీహార్) 1, ప్రాగ్రెసివ్ కాంగ్రెస్ (అస్సాం) 1, స్వతంత్రులు 99.

ఇవాళ వివిధ రాష్ట్ర శాసనసభలకు గెలుపొందిన కాంగ్రెస్ నాయకులలో మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కే. హనుమంతయ్య, బొంబాయి మాజీ మంత్రి శ్రీ బి. యస్. హీరే, మైసూరు రెవిన్యూమంత్రి శ్రీ యం. పి. పాటిల్ కేరళ మాజీమంత్రి శ్రీ ఏ. ఏ. రహీమ్, పశ్చిమ బెంగాల్ ఆహారమంత్రి శ్రీ ప్రఫుల్లచంద్ర సేన్, ఒరిస్సా అంతరంగిక శాఖా మంత్రి శ్రీ సత్యప్రియ మహంతి, ఉత్తరప్రదేశ్ మాజీమంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్, పంజాబ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి ప్రకాశ్ కౌర్ ప్రభృతులు ఉన్నారు.

అయితే కేరళలోమాత్రం కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌కంటె ఇప్పటివరకు 4 స్థానాలు అధికంగా సంపాదించింది.ఇవాళ ప్రకటించిన 13 స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ8, కాంగ్రెస్ 5 సాధించాయి.

బొంబాయి విద్యాశాఖ మంత్రి శ్రీమతి ఇందుమతి చిమన్‌లాల్ నుమహా గుజరాత్ జనతా పరిషత్ అభ్యర్థి డా॥ గణపతిరామ్ పటేల్ 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు.

మద్రాసులో 17 కు 12 కాంగ్రెస్ వశం

మద్రాసు, మార్చి 10: మద్రాసులో నిన్న ప్రకటించిన 17 స్థానాలలో 12 కాంగ్రెసుకే లభ్యం అయినాయి. రాష్ట్రంలో యింతవరకు తెలిసిన 86లో 62 స్థానాలను కాంగ్రెస్ గెల్చుకొని జైత్రయాత్ర సాగిస్తున్నది.

నందుసేరి నియోజకవర్గంనుంచి శ్రీ యమ్. జి. శంకర్ (కాం), శ్రీరంగం నుంచి శ్రీ కె. వాసుదేవన్ (కాం), దిండిగల్‌లో శ్రీ యమ్. జె. జమాల్ మొహిదీన్ (కాం), అవనాషీలో శ్రీ కె. మారప్పగౌండర్ (కాం) ముదుకలత్తూర్ ద్విసభ్య నియోజకవర్గంనుంచి శ్రీ యు. ముత్తురామలింగతేవర్ (ఫార్వర్డుబ్లాక్, జనరల్), శ్రీ ఏ. పెరుమాల్ (ఫా. బ్లాక్-రిజర్వు), ఉత్తిరమరూర్‌లో శ్రీ వి. కె. రామస్వామి ముదలియార్ (పోటీ కాం.) జింగీలో శ్రీ యమ్. చెంగల్‌రెడ్డియార్, ఉదకమండలంలో శ్రీ బి. కె. లింగగౌండర్ (కాం), చెంగంలో శ్రీ టి. కరియగౌండర్ (కాం) సేలం (2) నుంచి శ్రీ ఏ. రత్నవేల్‌గౌండర్ (కాంగ్రెస్), శంకరస్‌కోయిల్ ద్విసభ్య నియోజకవర్గంనుంచి శ్రీ ఏ. ఆర్. సుబ్బయ్య ముదలియార్ (కాం-జనరల్), శ్రీ ఉర్కపలక్ (కాం రిజర్వు), ధర్మపురిలో శ్రీ యమ్. కందసామి కందార్ (కాం), భవాని ద్విసభ్య నియోజకవర్గంనుంచి శ్రీ జి. గురుమూర్తి (కాం-జనరల్) శ్రీ పి. జి. మాణిక్యం (కాం-రిజ), తిరుచి (2) లో శ్రీ యమ్. కళ్యాణసుందరం (కమ్యూనిస్టు), వానియంబాడిలో శ్రీ ఏ. ఏ. రషీద్ (కాం), రాష్ట్రశాసనసభకు ఎన్నిక అయినారు.

మద్రాసు రాష్ట్రంలో ఫార్వర్డుబ్లాక్‌కు యివాళ తొలి విజయం లభించింది.

పంజాబులో బల్దేవ్‌సింగ్ గెలుపు

వనకటి రక్షణమంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, పంజాబ్‌లో నిహాలీయార్పూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు వెళ్లారు. ప్రత్యర్థి (జనసంఘం) కంటె వీరికి 60 వేల ఓట్లు అధికంగా వచ్చాయి.

మద్రాసు-బొంబాయి, రాష్ట్రాల నుంచి రాత్రి 11 గంటలవరకు మరో మూడు ఫలితాలు మాత్రం తెలిశాయి.

ఇవ్వటివరకు అందిన ఫలితాలనుబట్టి లోక్‌సభలో వివిధ పార్టీల బలాబలాలు యీవిధంగా ఉన్నాయి.

కాంగ్రెస్ 34, పి. యస్. పి. 1, కమ్యూనిస్టుపార్టీ 1, కర్షక కార్మిక పక్షం 1, పోటీ కాంగ్రెస్ 1, సోషలిస్టులు 1, స్వతంత్రులు 2. మొత్తం42.

మద్రాసు

సెరంబటూర్ నియోజకవర్గంనుంచి శ్రీ యమ్. పలనియాండీ (కాం), తిరువత్తూర్ నుంచి శ్రీ ఏ. దొరైస్వామి గౌండర్ (కాం), సేలంలో శ్రీ యస్. వి. రామస్వామి (కాం), లోక్‌సభకు ఎన్నిక అయినారు.

కేరళ రాష్ట్రంలో ఎర్నాకులం పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి శ్రీ ఏ. యమ్. తామస్, ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ మునీశ్వర్ దత్ ఉపాధ్యాయ లోక్‌సభకు గెలుపొందారు.

లోక్‌సభకు దాతార్ గెలుపు

బెంగుళూర్, మార్చి 10: జపీయాంగ శాఖ (కేంద్ర) ఉపమంత్రి శ్రీ బి. యస్. దాతార్ బెల్గాం జిల్లా నియోజక వర్గంనుంచి లోక్‌సభకు ఎన్నిక అయినారు.

మొత్తం ఓట్లు 3,71,699
పోలైన ఓట్లు 2,36,357
శ్రీ బి. యస్. దాతార్ (కాం) 1,22,408 శ్రీ కె. వి. కులకర్ణి (జనసంఘం)-57,505 శ్రీవి. సి. హెద్దూర్ మెట్టి (పి. యస్. పి.) 57,408.
చెల్లనివి 36.

భార్యచేతిలో ఓడిపోయిన అభ్యర్థి

అంబాలా, మార్చి 9: భటిండా జిల్లాలోని జైతో నియోజకవర్గంలో శాసనసభకు జరిగిన ఎన్నికలో కాంగ్రెసు తరఫున నిలిచిన భర్తతో పోటీ చేసిన భార్య నెగ్గింది. ప్రస్తుత శాసనసభ్యుడు కన్వార్ మంజీత్‌సింగ్ ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు తరఫున పోటీచేశాడు. ఈయనతో ఈయన భార్య శ్రీమతి జగదీష్ కౌర్ కూడా పోటీచేశారు. వీరితో మరొక స్వతంత్ర అభ్యర్థికూడా పోటీచేశాడు. శ్రీ సింగ్ కన్నా ఆయనభార్యకు 2670 ఓట్లు అధికంగా వచ్చాయి.

మరోవిశేషం ఏమంటే భర్త్రీడ్‌కోట నియోజక వర్గంలో ఈమె తన భర్త సోదరుడైన భర్త్రీడ్ కోట రాజాతో కూడా పోటీచేస్తోంది. ఈ నియోజక వర్గంలో పోలింగ్ రేపు జరుగుతుంది.

మైసూర్‌లో సిద్ధవీరప్ప ఓటమి

బెంగుళూర్, మార్చి 9: మైసూర్ మాజీమంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప, హరిహర్ నియోజకవర్గంలో పోటీచేసి, 25 వందల ఓట్ల తేడాతో పి.యస్.పి. అభ్యర్థి శ్రీ యమ్. రామప్పచేతిలో ఓడిపోయారు.

శ్రీ సిద్ధవీరప్ప, వనకటి మైసూర్ శాసనసభలో కోలార్ బంగారు గనుల జాతీయకరణను కృషి చేశారు.

మైసూర్‌లో యివాళ ప్రకటితమైన 14 స్థానాలలో కాంగ్రెస్ 8, పి యస్ పి 3, స్వతంత్రులు 3 గెలుచుకున్నారు.

రెవిన్యూ మంత్రి గెలుపు

బెంగుళూరు, మార్చి 10: మైసూర్ రెవిన్యూమంత్రి శ్రీ యమ్. పి. పాటిల్ బెల్గాం జిల్లాలోని హుక్కేరి నియోజక వర్గం నుంచి 18 వేల ఓట్ల అధిక్యతతో స్వతంత్ర అభ్యర్థిపై విజయం సాధించారు.

ఇవాళ శ్రీ తిమ్మన్న కొంనప్పకంబ్లీ (కాం), శ్రీ సఖారాం దత్తాత్రేయ గాంధర్ (కాం), శ్రీ జి. యమ్. చిన్నస్వామి (స్వతంత్ర) శ్రీమతి నంపాబాయ్ పిరోజ్‌భోగలే డాక్టర్ సర్దార్ నాగూర్ (స్వతంత్ర) మైసూర్ శాసనసభకు గెలుపొందారు.

కేరళలో కమ్యూనిస్టుల పురోగతి

తిరువేంద్రం, మార్చి 10: కేరళలో యింతవరకు తెలిసిన 14 స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ 9 కైవసం చేసుకొని, కాంగ్రెస్‌ను అధికమించింది.

వివిధ పార్టీల బలాబలాలు యిప్పటికు యీ విధంగా ఉన్నాయి. కమ్యూనిస్టులు 24, కాంగ్రెస్ 9, ప్రజాసోషలిస్టుపార్టీ 8, స్వతంత్రులు 2.

మలబార్ లోని ఇరిక్కూర్, మదాయ్ స్థానాలను గూడా గెల్చుకున్నట్లు కమ్యూనిస్టు వర్గాలు చెబుతున్నాయి. కొన్ని సాంకేతిక కారణాల మూలంగా యీ ఫలితాలను యింకా ప్రకటించలేదు.

ఇప్పటికు కొత్తగా ఫలితాలప్రకారం, కార్తికపల్లి నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసిన రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సుగతన్, కాంగ్రెస్, పి యస్ పి, ఆర్ యస్ పి-అభ్యర్థులను ఓడించి శాసన సభకు వెళ్లారు. పి యస్ పి అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ ఎ. అచ్యుతన్ తోగడి తిరుకొచ్చిలో పి యస్ పి మంత్రివర్గ సభ్యుడుగా పనిచేశారు.

పూనలూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. గోపాలన్ 4 వేలవోట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిపై నెగ్గారు.

అయితే క్విలన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన మాజీమంత్రి శ్రీ ఏ. ఏ. రహీమ్ పెద్ద సంఖ్యా బలంతో శాసనసభకు ఎన్నిక అయినారు.

ఒరిస్సాలో 7 కు 4 కాంగ్రెస్ స్వాధీనం

కటక్, మార్చి 9:—ఇవాళ ఒరిస్సాలో వెల్లడి అయిన 7 స్థానాలకు 4 కాంగ్రెస్‌కే దక్కాయి గంజాం జిల్లాలోని భత్రిపూర్, బాలనూర్ జిల్లాలోని నీలగిరి కేంద్రాల నుంచి కాంగ్రెస్ ఏటిని కైవశం చేసుకున్నవి.

రాష్ట్రంలో యిప్పటివరకు తెలిసిన మొత్తం 82 స్థానాలకు, కాంగ్రెస్ 25, గోతంత్రపరిషత్తు 16సాధించాయి. మిగతా స్థానాలు యితర పక్షాలకు వెళ్లాయి.

ఒరిస్సా నూతనరాజధాని అయిన భువనేశ్వర్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర అంతరంగిక శాఖా మంత్రి శ్రీ సత్యప్రియమహంతి ఎన్నిక అయినారు. వీరితో యిప్పటివరకు యిద్దరు మంత్రులు గెలుపొందారు.

గంజాం జిల్లాలోని దురా నియోజకవర్గంనుంచి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పి. బి. జగన్నాథరావు యిద్దరు ప్రత్యర్థులను ఓడించి శాసనసభకు గెలుపొందారు.

పశ్చిమ బెంగాల్‌లో పి. యస్. పి. తొలి విజయం

కలకత్తా, మార్చి 9: పశ్చిమ బెంగాల్‌లో ప్రజా సోషలిస్టుపార్టికి ప్రప్రథమంగా యివాళ రెండుస్థానాలు లభించాయి.

కాంగ్రెస్ యివాళ కొత్తగా 5 స్థానాలను గెలుచుకొన్నది. రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ ప్రఫుల్ల చంద్రసేన్ యీ రోజు గెలుపొందిన కాంగ్రెస్ నాయకులలో ప్రముఖులు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

రాష్ట్రం	స్థానాలు	కాం.	కమ్యూ.	పి.ఎస్.పి.	జనసం.	స్వ.	ఇతరులు	మొత్తం
ఆంధ్రప్రదేశ్	43	4	—	—	—	—	—	4
అస్సాం	12	2	—	—	—	—	—	2
బీహారు	55	2	—	—	—	—	—	2
బొంబాయి	66	1	—	—	—	—	1	2
కేరళ	18	2	1	—	—	1	—	4
మధ్యప్రదేశ్	36	2	—	—	—	—	—	2
మద్రాసు	41	13	—	—	—	1	1	15
మైసూరు	26	8	—	—	—	—	—	8
ఒరిస్సా	20	—	—	—	—	—	—	—
పంజాబు	22	2	—	—	—	—	—	2
రాజస్థాన్	22	—	—	—	—	—	—	—
ఉత్తరప్రదేశ్	86	1	—	1	—	2	—	4
బెంగాల్	34	—	—

రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, మద్రాసు, హైద్రాబాదు పిలుపు ననుసరించి రాక !

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

• రాజమండ్రి •

ప్రతినెల 11-వ తేదీ (ఉ॥ 7-30 నుంచి సా॥ 5 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A

• విజయవాడ-2 •

ప్రతినెల 12 తేదీ పెల్‌కంపౌండ్: సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286

• గుంటూరు •

ప్రతినెల 13 వ తేదీ. ఉదిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు ఫోన్: 181

• మదరాసు •

ప్రతి నెల 14, 15 అంబాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్. ఫోన్: 84291

• హైద్రాబాదు •

ప్రతి నెల 27 తేది, తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్. ఫోన్: 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 వరకు. సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లెదరు.

"నవరత్న కల్ప వాడండి"

వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, వన్నెలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు కోరకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్త దోషం, దీర్ఘవ్యాధులు, నూన్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

సెలెక్ట్ - (మద్రాసు)
తెనాలిరామకృష్ణ (తెలుగు)
ఎన్. టి. రామారావు, పి. భానుమతి, ఎ. నాగేశ్వరరావు.
రోజూ మ॥ 2-15, సా॥ 6, రా॥ 9-45

కావలెను

శక్రధరపూర్ (బరిస్సా)లో ఆంధ్ర పత్రిక, సచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ప్రకటన

అల్లవరంలో (తూర్పు గోదావరి జిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ ఎన్. వెంకటరమణగారు న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

మేనేజర్, ఆంధ్రపత్రిక.

కావేరి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్

ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్ ఎన్‌ప్లనేడ్, మద్రాసు-1.

పై కంపెనీయున్నూ, శ్రీ పి. సూర్యనారాయణగారున్నూ, వ్రాసియిచ్చిన, 20 వ ఆగస్టు, 1951, తేదీగల ఫస్ట్ మెంటల్ ట్రస్టు డీడ్ యొక్క షరతుల క్రింద, యీ క్రింది నెంబర్ల బేరర్ డిబెంచర్లు 1 వ ఏప్రిల్ 1957 తేదిన విడుదలకు సిద్ధపర్చబడ్డవని యిందుమూలకముగా తెలియజేయడమైనది. ఈ డిబెంచరులు గలవారు రశీదుతోను, వడ్డీ కూపనులతోను, వాటిని కంపెనీ రిజిష్టర్డు ఆఫీసువద్ద యిచ్చివేసి, 1-4-1957 తేదీన, ఆ తేదీ తర్వాత సొమ్మును తీసుకోవలెనని కోరుతున్నాము.

ఈ డిబెంచర్లకు 1-4-1957 తేదీనుండి వడ్డీ కట్టబడదు.

డిబెంచర్ల నెంబర్లు:—

268, 269, 270, 271, 272, 273, 274, 276, 277, 278, 287, 288, 1893, 1895, 1896, 1899, 1400, 1404, 1406, 1408, 1412, 1415, 1429, 1430, 1432, 1433, 1436, 1437, 1442, 1443, 1444, 1445, 1448, 1449, 1450, 1451, 1452, 1453, 1458, 1462, 1463, 1465, 1822, 1824, 1825, 1826, 1827, 1829, 1830, 1831. 1832, 1833, 1835, 1838, 1839, 1840, 1842, 1843, 1844, 1846, 1847, 1848, 1849, 1852, 1853, 2107, 2108, 2112, 2113, 2114, 2115, 2116, 2118, 2120, 2122, 2123, 2126, 2130, 2131, 2132, 2133, 2134, 2136, 2190, 2191, 2192, 2195, 2196, 2198, 2204, 2206, 2207, 2208, 2210, 2211, 2212, 2215, 2217, 2219, 2221, 2222, 2223, 2224, 2229, 2231, 2232, 2238, 2240, 2241, 2247, 2248, 2249, 2251, 2268, 2269, 2270, 2271, 2274. 2278, 2279, 2287, 2289, 2290, 2291, 2294, 2296, 2297, 2302, 2304, 2305, 2306, 2309, 2310, 2312, 2313, 2314, 2315, 2316, 2319, 2323, 2325, 2326, 2331, 2335, 2336, 2347, 2354, 2358, 2359, 2361, 2362, 2371, 2375, 2376. 2378, 2380, 2387, 2390, 2405, 2416, 2418, 2419, 2423, 2435, 2436, 2437, 2438, 2444, 2447, 2449, 2450, 2452, 2453, 2897, 2899, 2901, 2902, 2903, 2907, 2908, 3149, 3154, 3156, 3157, 3158, 3159, 3160, 3161, 3186, 3187, 3190, 3192, 3286, 3297, 3305, 3306, 3307, 3308, 3894, 3897, 3925, 3928, 3929, 3959, 3960, 3962, 3963, 3964, 3968, 3969, 3971, 3972, 3973, 3976, 3980, 3985, 3986, 3988, 3991, 4112, 4113, 4114, 4116, 4117, 4119, 4121, 4122, 4125, 4126, 4182, 4183, 4184, 4187, 4188, 4190, 4191, 4192, 4195, 4197, 4451, 4452, 4453, 4454, 4455, 4456, 4457, 4458, 4459, 4460, 4491, 4492, 4493, 4494, 4500, 4511, 4512, 4513, 4514, 4515, 4516, 4517, 4518, 4519, 4520, 4521, 4522, 4527, 4528, 4529, 4530, 4531, 4534, 4536, 4538, 4540, 4759, 4760, 4761, 4763, 4767, 4768, 4769, 4774, 4775, 4776, 4779, 4786, 4787, 4788, 4789, 4792, 4793, 4796, 4810, 4811, 4812, 4813, 4815, 4820, 4821, 4822, 4828, 4830, 4833, 4839, 4840, 4841, 4842, 4843, 4844, 4846, 4847, 4848, 4850, 4854, 4855, 4856, 4857, 4859, 4860, 4861, 4862, 4863, 4864, 4865, 4877. 4878, 4879, 4885, 4887, 4888, 4889, 4890, 4891, 4894. 4896, 4897, 4899, 4900, 4903, 4904, 4905, 4913, 4915, 4916., 4917 4919, 4920, 4924, 4927, 4928, 4931, 4939, 4944, 4945, 4947, 4948, 4952, 4953, 4957 4958, 4959, 4960, 4961, 4963, 4964, 4965, 4968, 4974, 4976, 4980, 4982, 4983, 4984, 4985. 4986, 4996, 4999.

కావేరి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్‌కుగాను,
యునైటెడ్ ఇండస్ట్రీస్ (ప్రయివేట్) లిమిటెడ్‌కుగాను.
మద్రాసు 7-3-57 } పి. సూర్యనారాయణ
మేనేజింగ్ డైరెక్టరు, మేనేజింగ్ ఏజంట్లు

తృతీయ కూటమి పిచ్చి ఆలోచన

కుదరని పని అని మీనన్ భావం

బొంబాయి, మార్చి 8: అంతర్జాతీయ వ్యవహారాలకు తృతీయకూటం అంటూ పొగడని, అట్టి భావాన్ని పెట్టుకోవడమే పిచ్చితనమని శ్రీ కృష్ణ మీనన్ నేడు ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడుతూ విశదం చేశారు.

ఈ సభ ఛాపతీలో జరిగింది. శ్రీ మీనన్ ఈ సభలో ప్రజాసోషలిస్టు పార్టీ కరపత్రాన్ని ఒకదాన్ని విమర్శిస్తూ ఈ మాటలు చెప్పారు. ప్రజా సోషలిస్టులు ఆకరపత్రంలో కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విధానాన్ని విమర్శించారు. ప్రస్తుతం శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న విధానం తప్ప విధానం అని, తృతీయ మండలాన్ని నిర్మించడం సవ్యమైన విధానం అని వారు అందులో పేర్కొన్నారు.

శ్రీ మీనన్ ఈ సభలో ఆ కరపత్రాన్ని చేత్తో పైకి ఎత్తి ప్రజలకు చూపించి, ఇందులో వున్నంత రాజకీయ అజ్ఞానం మరి ఎక్కడా కన్పించదని అన్నారు. "అటు అమెరికా కూటాన్ని, ఇటు రష్యా కూటాన్ని అదుపులో పెట్టి, ఈ రెండు కూటాల మధ్య పోరాటం రాకుండా అరికట్టగల మూడో మండలాన్ని భారతదేశం సృష్టించాలి అంటే, ఆ రెండు దేశాల కన్నా, భారతదేశం అధికమైనబలమూ, సంపత్తి కలిగినదై వుండాలి. ఆ రెండు కూటాలకన్నా, ఈ మూడో కూటం బలం అధికం అయివుండాలి. అప్పుడే అటువంటి తృతీయ మండలం పనిచేస్తుంది. లేకపోతే చెయ్యదు" అని చెప్పారు.

"భారతదేశం, ఇంటా, బయటా, గూడా గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నదని శ్రీ మీనన్ విశదం చేశారు. అందువల్లనే అన్ని సమస్యలూ, శాంతియుతంగాను, మంతనాలద్వారాను పరిష్కారం కావాలని భారతదేశం కోరుతోంది అని చెప్పారు. "ప్రపంచంలో మనది పెద్ద ప్రజాస్వామ్యం; ఇక్కడ ఎంతో వైవిధ్యం వుంది. ఈ వైవిధ్యంలో గూడా మనం ఏకంగా నివశించగల్గుతున్నాము. కలిసి పని చేయగల్గుతున్నాము. ఇది మన చైతన్యానికి గుర్తు. ప్రపంచంగూడా ఈ మన చైతన్య వైభవాన్ని గుర్తించింది" అన్నారు.

భారత విదేశాంగ విధానం

భారత విదేశాంగ విధానాన్ని గురించి మాట్లాడుతూ, అది మనకు ఒక దైవకార్యంవంటిది కాదని శ్రీ మీనన్ స్పష్టం చేశారు. అటువంటి భావంతో మనం ఈ విధానాన్ని అనుసరించడం లేదనిగూడా చెప్పారు. "భారతదేశానికి ఇటు రష్యా కూటంలోను, అటు అమెరికా కూటంలోను, వున్న అన్ని రాజ్యాలతోను స్నేహసంబంధాలు వున్నాయి. ఇక వారిలో అంతర్జాతీయ రంగంలో వ్యవహరించేటప్పుడు, తన జాతితత్వాన్నిబట్టి, తన జాతి సిద్ధాంతాలను బట్టే భారతదేశం నడుస్తున్నది. ప్రపంచశాంతిని ఆకాంక్షించి, సాను మార్గాన్ని అనుసరిస్తున్నది" అన్నారు.

హంగరీ సమస్యపై భారతప్రభుత్వ వైఖరి

హంగరీవిషయం సమితిలో చర్చకు వచ్చినప్పుడు భారతప్రతినిధివర్గం సరిగ్గా నడవలేదన్న విమర్శకు ప్రత్యుత్తరం ఇస్తూ, "అక్కడ మేము ఏమి చేసినా, ప్రభుత్వం ఆదేశాలప్రకారమే చేశాము అన్నారు. అదికాక, రష్యాను ఆపందర్భంలో భారతదేశం విమర్శించినట్లు, ఇంకో దేశం విమర్శించలేదు. అక్కడ రెండునాల్కల వ్యవహారానికి తావు లేదు. ఈజిప్టు విషయంలో, కాశ్మీరు విషయంలో మన వైఖరి ఏమిటో, హంగరీ విషయంలో కూడా అదే వైఖరిని అనుసరించాము" అని చెప్పారు. ఇది తెలుసుకోలేని వాళ్లు వున్నందుకు విచారిస్తూ, వారు పట్టే వ్యక్తి నిష్టమైన మనస్సుగలవాళ్లు అని చెప్పారు. "హంగరీ సమస్య సవ్యంగా పరిష్కారం కావాలంటే, మనం త్రొక్కిన మార్గమే మంచిది. ఇంకో మార్గాన్ని ఇతరులు అనుసరించారు. అది ప్రచ్ఛన్న యుద్ధమార్గం. దాన్ని మనం అనుసరించము" అన్నారు.

కాశ్మీర్ వ్యవహారం

కాశ్మీర్ సమస్యను గురించిన విమర్శకు జబాబు ఇస్తూ శ్రీ మీనన్ ఈలా చెప్పారు: "కాశ్మీర్ సమస్యను సమితికి మనం తీసుకుపోవడమే తప్పని ఈ విమర్శకులు అంటున్నారు. కాని మనం కాశ్మీర్, ఎవరిదో చెప్పండి అని ఆ సమితి దగ్గరకు పోలేదు. కాశ్మీర్ మనది అనడంలో అనుమానం ఏమీ లేదు. పోతే పోరాటం పెరక్కుండా వుండటానికి అక్కడికి వెళ్లాము. శాంతినికోరి వెళ్లాము. భారతదేశంలో భాగం అయిన కాశ్మీర్ మీద పాకిస్తాన్ దాడి చేసింది. ఆదాడినుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే, ఇంకో మార్గం, పాకిస్తాన్ మీద దాడిచేయడమే. అయితే పాకిస్తాన్ మన ఇరుగు దేశం అని మరిచిపోకూడదు. పాకిస్తాన్‌బాగు మనభాగు దాదాపు ఒక్కటే. వాదాన్ని వాదంతో ఎదుర్కొనాలి, కాని ప్రజలపట్ల విరోధభావాన్ని వహించడం మాత్రం పనికిరాదు. పాకిస్తాన్‌లో మన మీద ప్రభుత్వం ప్రజలకు ద్వేషాన్ని నూరిపోస్తున్నది. ఇట్లా ఒకదేశం జనం మీద ఒకదేశం ద్వేషాన్ని రేకెత్తించడంకన్నా ఈ కాలంలో నేరం ఇంకోటి లేదు. ఇందువల్ల ఇతరులకు జరిగే నష్టం ఏమీ లేదు. కాని ఆ ద్వేషాన్ని రేకెత్తిస్తున్న దేశంలోనే, ఆ ద్వేషం రాక్షస రూపాన్ని దాల్చి, ఆరేకెత్తించిన వాళ్లనే నాశనం చేసివేస్తుంది."

దేశంలో ప్రతిపక్షాలేర్పడేట్లు కాంగ్రెసు ప్రయత్నించాలి అన్న వాదాన్ని పూర్వపక్షం చేస్తూ శ్రీ మీనన్ ఇట్లా చెప్పారు: "ఇది నీడలనుంచి యుద్ధం లాగా వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అన్నది శాసనసభలలోను, లాబీలలోను పుట్టదు. ఏ పార్టీని అయినా, ప్రజలలోంచి నిర్మించుకుంటూ రావాలి. అప్పుడే అది దక్షం అనిపించుకుంటుంది. నేను కాంగ్రెస్ వాణి అని ఈ మాటలు అనడంలేదు. ఇప్పుడు దేశాన్ని నడిపించేపార్టీ, కాంగ్రెస్ తప్ప, ఇంకోటి ఏమన్నా వున్న దేమో మీరే చెప్పండి. దేశబహిరంతర సంరక్షణ దక్షమైనపక్షం కాంగ్రెస్ కాక మరొకటి వున్నదేమో చెప్పండి. మనం సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని ఆర్థిక సామాజిక, రాజకీయరంగాలలో అమలుపరచగలపక్షం ఇంకోటి దేశంలో వున్నదేమో చెప్పండి. ఒక్క కాంగ్రెస్‌కే ఇన్ని పనులుచేసే సామర్థ్యం వుంది. కాంగ్రెస్ ఒక జాతీయ ఉద్యమం లాంటిది. అది పాశ్చాత్య రాజకీయ పక్షంవంటిదికాదు. దేశానికి అది స్వాతంత్ర్యాన్ని సంపాయించింది. ఆస్వాతంత్ర్యాన్ని అమలు పరిచే శక్తి గూడా దానికే వుంది."

కాన్పూరు కార్మికులపై లాఠీ ప్రయోగం

కొందరు కార్మికనాయకుల అరెస్టు

కాన్పూర్, మార్చి 7: పోలీసులు నేడు కార్మికులమీద లాఠీప్రయోగం చెయ్యడమేగాక, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఎస్. ఎస్. యూసఫ్, శ్రీ నరేంద్ర బహదూర్ సింగ్, ప్రభృతి కార్మిక నాయకులనుగూడా అరెస్టు చేశారు. నగరంలో 144 సెక్షనుగూడా కలెక్టరు ప్రవేశపెట్టాడు.

ఇది అంతా ఇట్లా జరిగింది. స్థానికంగా వున్న ఒక మిల్లుపనివాడు శ్రీ నాకామ్ అనేఅతను, ఆ మిల్లు మేడ మీంచి దూకి చనిపోయాడు. కార్మికుల తరఫున బోనస్ రాయబారాలకు వెళ్లి, ఆ రాయబారాలు విఫలం అయినందున, అతను ఈ పని చేశాడు. అప్పుడు కార్మికులు అతనిశవాన్ని ఊరేగింపుగా తీసుకుపోతూవుంటే, పోలీసులు లాఠీ ప్రయోగానికి దిగారు. కార్మికులు అల్లరి చేసినందువల్ల పోలీసులు ఈ పని చేశారని కలెక్టరు అంటున్నారు. మొత్తంమీద పోలీసులు ఆ కార్మికులను చెదిరిపోయేదాకా కొట్టారు. వారు శవాన్ని రోడ్డుమీదనే వదిలివేసి పోయారు. తర్వాత, మృతుని చుట్టాలు వచ్చి, దహనాదికాలకు దాన్ని తీసుకుపోయారు.

మైకా అక్రమ రవాణా నిషేధానికి కొత్త బిల్లు

దగ్గర ఉంచుకునేందుకుకూడా అనుమతి తీసుకునే పద్ధతి

హైదరాబాదు, మార్చి 9: ప్రభుత్వానికి చెల్లించవలసిన ఋసుమూ, పన్నులను చెల్లించకుండా-అటువంటి ఋసుం చెల్లించవసరంలేని ప్రాంతాల నుంచి నట్టవిరుద్ధంగా మైకారవాణాను నిషేధించేందుకు ఉద్దేశించిన బిల్లును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించింది. ఈ బిల్లునను సరించి మైకానుతివ్వి రవాణాచేయడానికే కాక, దగ్గరఉంచుకునేందుకూ, అమ్మేందుకూకూడా ప్రభుత్వంచద అనుమతి తీసుకోవలసి ఉంటుంది.

ప్రస్తుతం అమలులోఉన్న నిబంధనలప్రకారం ఒకప్రాంతంలో తవ్విన మైకాను ఒకఫ్యాక్టరీకి కొటాయించిన తరువాత అది చట్టబద్ధమైన సరుకయినదీ కానిదీ అజమాయిషీచేయడం సాధ్యం కావడంలేదు. ఇందుకుసంబంధించిన ఉద్యోగులుచేసే అజమాయిషీఏర్పాట్లు కూడా సంతృప్తికరంగాలేవు కనుక ఈ బిల్లు అవసరమైందని, బిల్లు లక్ష్యాలలో ప్రభుత్వం వివరించింది.

ప్రభుత్వేతర బొగ్గు గనులకు ఉక్కు

22 వేల టన్నులు మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 7: 1956-57 లో సుమారు 22077 టన్నుల ఉక్కును, వ్యక్తుల అధీనంలోవున్న బొగ్గుపరిశ్రమ విభాగానికి భారతప్రభుత్వం కేటాయించింది. ఇందులో 14865 టన్నులు ప్రస్తుతం అమలులోవున్న పనులకు, 7212 టన్నులు అభివృద్ధి పథకాలకు ప్రత్యేకించారు. అమలులోవున్న పనులకు 19007 టన్నులు, అభివృద్ధి పథకాలకు 18556 టన్నులు కావాలని కోరినదానికి యీమాత్రం లభించింది. అయితే ప్రభుత్వాధీనంలో వున్న బొగ్గుగనుల అవసరాలకు మాత్రం 600 టన్నులు కేటాయించారు.

సిమెంటు విషయంలో ప్రయివేటు రంగానికి 1956 లో 9169 టన్నులు ప్రభుత్వరంగానికి 6201 టన్నులు మంజూరుచేశారు.

ఇలా రెండింటిమధ్య భేదం చూపడానికి గలకారణం సిమెంటు, ఉక్కు దేశంలో చాలా కొరతగా వుండటమే.

1957 ఏప్రిల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలోవున్న బొగ్గుగనుల అవసరాలకు సిమెంటుకోటా వేరే ఇస్తారు. ఉక్కుకూడా వేరే కేటాయించే అభిప్రాయం వున్నది,

కాండ్లారేవులో సరుకుల దిగుమతి

ఇంకో రెండుచోట్ల ఏర్పాట్లకు రు 330 లక్షలు

న్యూఢిల్లీ, మార్చి 7: కాండ్లారేవులో సరుకులు దింపుకోవడానికిఅను వుగా పూర్తి సౌకర్యాలుగల స్థలాలు మరో రెండింటిని రు 330 లక్షల ఖర్చుతో యీ ద్వితీయ ప్రణాళిక ఆఖరులోగా నిర్మించే ఆలోచన వున్నట్లు తెలిసింది. ఇప్పటికే రెండింటికి ప్రారంభోత్సవం జరిగాయి. మరో రెండు నీర్మాణదశలో వున్నాయి. ఇవి జూన్‌లోగా పూర్తవుతాయి. మొత్తం యీ ఆరుచోట్ల ఒకేసారి 7 నౌకలు ఆగి సరుకులను దింపడానికి వీలుంటుంది.

కాండ్లారేవు అభివృద్ధి ప్రథమదశలో రు 1420 లక్షలు ఖర్చవుతాయి. ఇందులో రు 1088 లక్షలు అప్పుడే ఖర్చు చేశారు:

రోజుకు ఇకనుంచి 2700 టన్నుల సరుకును దింపుకోవడానికి వీలవుతుంది. ఈ ఏడాది జూన్ ఆఖరుకు రవాణాలో వుండే 25 వేల టన్నుల సరుకు నిల్వచేయడానికి అవకాశం వుంటుంది. దీర్ఘకాల నిల్వ పద్ధతిమీద మరో 80 వేల టన్నులు నిల్వచేయవచ్చు.

మొత్తం ఆరు పూర్తయేసరికి 1080 వేట టన్నుల సరుకు నిల్వ చేసే వీలు కలుగుతుంది.

మౌనానందస్వామి మఠం ఏజెంటు

చిదానందసరస్వతి వీలు చెల్లదని తీర్పు

మద్రాసు, మార్చి 6: పురాణం లో శ్రీ మౌనానంద స్వామి మఠం పూర్వ పీఠాధిపతి అయిన శ్రీ శివచితానంద సరస్వతిస్వామి ఆమఠం ఏజంటుగా శ్రీ కె. కృష్ణరావును ఆయన జీవిత పర్యంతం నియమించిన వీలునామా చెల్లబాలదని ఏజెంటును బర్తరఫు చేయటానికి ప్రస్తుత పీఠాధిపతికి హక్కు ఉన్నదనీ అంతేగా అయితే ప్రతివాది అయిన ఏజెంటు పూర్వ పీఠాధిపతి వీలునామా బట్టి చెప్పను, సేమైనా నష్టపరిహారము కోరవచ్చునని తిరువల్లేలి సబ్ జడ్జి శ్రీ యం. లోకేశన్ యీ మఠం కేసులో తీర్పు ఇచ్చారు.

రైల్వేల అభివృద్ధికి ఋణం

ప్రపంచబాంకుతో రాయబారాలకు ప్రతినిధివర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 8: రైల్వేల అభివృద్ధికి ఋణాలు సంపాదించేవిషయమై ప్రపంచ బాంకుతో రాయబారాలు జరిపే నిమిత్తం వచ్చే నెల రైల్వే నిపుణులతో కూడిన ప్రతినిధివర్గం వాషింగ్టన్‌కు వెళ్ళనున్నారు. భారత ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ బి. కె. నెహ్రూ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

భారతదేశంలో రైల్వేల ప్రస్తుత పరిస్థితి పరిశీలించి, అభివృద్ధి అవసరాలు గురించి ప్రపంచబాంకుకు నివేదించే నిమిత్తం ఇటీవల మనదేశంలో పర్యటించిన బ్యాంకు నిపుణులు భారత ప్రతినిధివర్గంవారు, వాషింగ్టన్ చేరుకొనకముందే తమనివేదిక బాంకుకు సమర్పించగలరని తెలుస్తున్నది.

భారతదేశంలోని రేవుల అభివృద్ధికి ఆర్థికసహాయం సంపాదించే నిమిత్తం కూడా శ్రీ నెహ్రూ ప్రపంచ బాంకుతో రాయబారాలు నాగించగలరని తెలుస్తున్నది.

ఈ లోగా ప్రపంచ బాంకు ప్రతినిధి శ్రీ బాస్క్ మార్చి 11 వ తేదికి బొంబాయి చేరుకుని 18 వ తేదికి ఢిల్లీకి రానున్నారు. ఆయన ఈ ఋణాలు గురించి భారతప్రభుత్వంతో సంభాషణలు జరుపుతారు.

నేపాల్ మహారాజు సింహళ పర్యటన

ఖట్మాండు మార్చి 7: సింహళ దేశంలో ఒకవారం రోజులపాటు పర్యటించే నిమిత్తం నేపాల్ మహారాజు శ్రీ మహేంద్ర ఈ నెల 12 వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరుతారు. తిరిగి వచ్చేటప్పుడు ఆయన భారతదేశం కూడా సందర్శిస్తారు.

శ్రీ మహేంద్ర పర్యటన కార్యక్రమం ప్రారంభమయ్యే ముందు 8 వ తేదీన అమెరికా, స్విట్జర్ లాండ్ దేశాల రాయబారులు శ్రీయితులు ఎల్స్ వర్త బంకర్, విజ్డోనిలో, పోలియట్ రాయబారి, ఆయనకు తమ అధికార పత్రాలు సమర్పిస్తారు.

ఈ విదేశీ రాయబారులు ఆయా దేశాల తరఫున భారతదేశంలోనే ఉండి నేపాల్ దేశానికి కూడా రాయబారులుగా వ్యవహరిస్తున్నారు.

100 మంది ఆల్జీరియా దేశభక్తుల హత్య

ఆల్జీరియా, మార్చి 8: ఆల్జీరియా తూర్పుప్రాంతంలో గత 24 గంటలలోనూ నూరుమందికిపైగా దేశభక్తులను ఫ్రెంచిసైనికులు పొట్టపెట్టుకున్నారు. టెబెస్సావద్ద జరిగిన సంఘర్షణలో 94 మంది జాతీయ వాదులు చనిపోయారు. ఈ వార్తలను ఫ్రెంచి వర్గాలే తెలిపాయి.

ఫ్రెంచిసైనికులలోని ఐదుగురు ఆల్జీరియా ఉద్యోగులను క్రమశిక్షణతో ప్రవర్తించలేదనే కారణంతో శిక్షించినట్లు పారిస్‌లోని ఫ్రెంచి రక్షణశాఖ ప్రకటించింది.

ఆల్జీర్స్ బయట రెండుబస్సులపై జాతీయవాదులు మరతుపాకులు ప్రేల్చారట కూడా.

వేలువెన్నులో 8 ఏళ్ల బాలుని హత్య

తణుకు, మార్చి 7: తణుకు తాలూకా వేలువెన్ను గ్రామంలో ఎనిమిదేళ్ళ వయసు కలిగిన బాలుడు తంగిరాల సత్యనారాయణమూర్తి శవం ఫిబ్రవరి 26 సాయంకాలం గ్రామం పాలిమేరలో ఉన్న పశువులశాలలో కనుపించినది. శవంమీద 11 కత్తిపోట్లు ఉన్నవి. ఎవరో దుండగులు ఈ అత్యాచారంచేసి ఉంటారని అనుమానిస్తున్నారు. తణుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫిబ్రవరి 25 న వేలువెన్ను గ్రామంలో జరిగిన ఏకాహం చూడడానికి ఆ బాలుడు వెళ్లాడు. రాత్రి తిరిగి ఇంటికి రాకపోతే తల్లి తండ్రులు ఊరంతా గాలించి వెదికారు. ఎక్కడా కనుపించలేదు. మరునాడు సాయంకాలం పొలంలో పనిచేసుకునే రైతులు బాలుని శవం చూచి ఆ సంగతి తెలియపరచారు. ఈ దారుణమృత్యు గ్రామంలో భీతిత్సం కలుగజేసినది.

ఒక ఏడాది క్రిందట అక్కడికి సమీపంగా ఉన్న దమ్మెన్ను గ్రామంలో ఎవరో దుండగులు ఒక బాలుని రాత్రి అంతా గుడిలో విగ్రహానికి త్రాళ్ళతో కట్టి ఉంచి హింసించారని, ఆ బాలుని ఆక్రందనంవిని చాలమంది అక్కడికి చేరుకొనగా వారు బాలుని విడిచిపెట్టి పారిపోయారని, ఆ సంఘటనకు ఇప్పటి హత్యకు ఏమైనా సంబంధం ఉండవచ్చునని అక్కడివారు అనుకుంటున్నారు.

ఒక ద్వీపంనుంచి నీగ్రోల తరలింపు

బ్రిటిష్ వారి నాగరిక చర్య!

నైరోబీ, మార్చి 6: విక్టోరియా సరస్సులోని నుంగేటా ద్వీపంనుంచి అక్కడున్న 2400 మంది నీగ్రోలను అందరినీ బ్రిటిషు అధికారులు తరలించి వేస్తున్నారు.

వీరిలో మొదటి జట్టు 250 మంది. స్త్రీలు పురుషులు పిల్లలు అందరికీ ఒకరి చేతులకు మరొకరి చేతులను తీగెలతో కట్టివేసి, కాళ్లకు ఇనుప గొలుసులు తగిలించితీసుకువచ్చారు. వీరుమౌమౌసంఘానికి చెందిన వారంటూ అందరినీ ఒక నిర్బంధ శిబిరంలో చేరుస్తున్నారు.

రాణిపై విమర్శ: డేబర్ విచారం

న్యూఢిల్లీ, మార్చి 7: అ. భా. కాంగ్రెస్ పత్రిక "ఎకనమిక్ రివ్యూ"లో ఎలిజబెత్ రాణిని గురించి తెచ్చిన ప్రస్తుతికి కాంగ్రెసు అగ్రనాయకుడు శ్రీ ఢేబర్ బ్రిటిష్ హైకమిషనరుకు తమ విచారం తెలియబరచారు.

మీ శిరోజాలకు శిరస్సుకు కొత్తది ఆరోగ్యప్రదమైనది వాడండి

కాల్గేట్ హెయిర్ టానిక్‌లో తలమీద వుండే చర్మాన్ని మృదువుపరిచే అద్భుతమైన నూనె లానోలిన్ వుంది... అది జుట్టు రాలిపోకుండా, వొత్తుగా, బాగా పెరగటానికి ఉపకరిస్తుంది.

కొత్త కాల్గేట్ హెయిర్ టానిక్ లానోలిన్ చేర్చినది

విల్లల జుట్టు పెరగటానికి కుటుంబంలో అందరికీ కూడా శ్రేష్ఠమైనది

CH-10/3

RAJASHRI PRODUCTIONS

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి
మహత్తర పౌరాణిక చిత్రం

సతీ అనసూయ

అంజలి దేవి • జమున
• జానకి • గుమ్మడి •
రేలంగి • ముక్కామల • నటించినది

రచన • సముద్రాల Jr.
సంగీతం • ఘంటసాల
డైరెక్షన్ • Ch. నారాయణమూర్తి B.A.

గ్లాసు టీనీ - మీ మ్ము ఉల్లాసపరచి, ఉత్తేజం కలిగిస్తుంది...



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad